## జామియా వర్సిటీ ప్రాంతంలో కాల్పులు

### –సీఏఏకు నిరసన తెలుపుతున్న విద్యార్థులకు గాయాలు

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): సీఏఏకు నిరసన తెలుపుతున్న ఢిల్లీలోని జామియా విశ్వవిద్యాలయ విద్యార్థులపై ఓ అగంతకుడు కాల్పులకు తెగబడ్డాడు. దీంతో వర్సిటీలో కలకలం రేగింది. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కొందరు నిరసనలు చేస్తుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి వారిపై తుపాకీతో కాల్పులకు తెగబడటంతో భయాందోళన వాతావరణం నెలకొంది. మీడియా వర్గాల వివరాల ప్రకారం.. కొందరు జామియా మిలియా ఇస్లామియా వర్సిటీ ప్రాంతంలో సీఏఏకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ క్రమంలో నల్లటి కోటు ధరించిన ఓ గుర్తు తెలియని వ్యక్తి తుపాకీ బయటకు తీసి వారికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు బులెట్ గాయాలు కాగా వెంటనే ఆస్పత్రికి తరలించారు. అనంతరం కాల్పులకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనా సమయంలో భారీగా పోలీసులు సైతం అక్కడే ఉన్నట్లు తెలుస్తోంది. సీఏఏకు వ్యతిరేకంగా జామియా యూనివర్శిటీలో గత నెలలో చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే.


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 31-1-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 159 పేజీలు: 4 వెల: రూ.1/-


# సమత దోషులు ముగ్గురికి ఉరి

### మరణశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు
### సంచలన తీర్పు వెలువరించిన ఫాస్ట్ ట్రాక్ కోర్టు
### తీర్పుతో బోరున విలపించిన దోషులు
### శిక్ష తగ్గించాలని జడ్జికి వేడుకోలు
### పక్కాగా సాక్ష్యాలు సమర్పించిన పోలీసులు

ఆదిలాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): సమత కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సంచలన తీర్పును వెలువరించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులకూ ఉరిశిక్షను విధిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మానవ మృగాళ్ల చేతిలో హత్యాచారానికి గురైన సమత కేసులో కోర్టు తుదితీర్పు వెల్లడించింది. గతేడాది నవంబర్ 24న కుమ్రం భీం జిల్లాలో సమతపై షేక్ బాబా, షేక్ షాబుద్దీన్, షేక్ మగ్దూమ్ అనే ముగ్గురు వ్యక్తులు అత్యాచారం జరిపి హత్య చేసిన విషయం తెలిసిందే. డిసెంబర్ 27న ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులు షేక్ బాబా, షేక్ షాబుద్దీన్, షేక్ మగ్దూమ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదిలాబాద్ కోర్టు హాల్‌లో...గురువారం తీర్పు సందర్భంగా నేరం రుజువైందని నిందితులకు న్యాయమూర్తి ప్రియదర్శిని తెలిపారు. అయితే తామే కుటుంబానికి ఆధారమని నిందితులు జడ్జి ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. శిక్ష విషయంలో కనికరం చూపాలని నిందితులు వేడుకున్నారు. అయితే నిందితులు చేసిన నేరం చాలా ఘోరమైనదని చెబుతూ న్యాయమూర్తి ఉరిశిక్ష విధించారు. ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై సమత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1 షేక్‌బాబు (30), ఏ2 షేక్ షాబొద్దీన్(40), ఏ3 షేక్ ముఖ్దుం(30)లను కోర్టు దోషులుగా తేల్చింది. దోషులుగా తేలిన ఈ ముగ్గురికి ఆదిలాబాద్ ప్రత్యేక కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెల్లడించే కంటే ముందు.. మీపై మోపిన నేరం రుజువైందని నిందితులకు న్యాయమూర్తి తెలిపారు. మీరు ఏమైనా చెప్పుకునేది ఉందా? అని నిందితులను న్యాయమూర్తి అడిగారు. దీంతో ప్రధాన నిందితుడు షేక్ బాబు కంటతడి పెట్టాడు. కుటుంబాలకు తామే పెద్ద దిక్కని ముగ్గురు నిందితులు బోరున విలపించారు. తీర్పు నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టుకు సమత కుటుంబీకులు, గ్రామస్తులు చేరుకున్నారు. దోషులు ముగ్గురూ గతేడాది నవంబర్ 24న లింగాపూర్ మండలం ఎల్లాపటార్ గ్రామ సమీపంలో సమతపై అఘాయిత్యానికి పాల్పడిన విషయం విదితమే. ఈ కేసు విచారణకు డిసెంబర్ 11న ఆదిలాబాద్‌లో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేశారు. ఈ కేసులో డిసెంబర్ 14న ఛార్జిషీటును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో పోలీసులు దాఖలు చేశారు. డిసెంబర్ 31న కోర్టు విచారణ పూర్తి చేసింది. జనవరి 20న ప్రాసిక్యూషన్, డిఫెన్స్ లాయర్ల మధ్య వాదనలు ముగిశాయి. అయితే ఈ కేసు తీర్పు జనవరి 27న వెల్లడించాల్సి ఉండే. అయితే న్యాయమూర్తి అనారోగ్యం కారణంగా ఈ నెల 30కు కోర్టు వాయిదా వేసింది.

#### అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులు

ముగ్గురు నిందితుల్లో చిన్నవాడైన షేక్‌బాబు(30) తొలుత బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమె రామ్‌నాయక్ తండా శివారులోని జాదవ్ జ్ఞానేశ్వర్ పొలం వద్దకు రాగానే రోడ్డు పక్కకు నెట్టేసి బలాత్కారానికి యత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో తర్వాత సమీపంలోని పొదల్లోకి లాక్కెళ్లి అత్యాచారం చేశాడు. ఇందుకు మిగిలిన ఇద్దరు నిందితులు సహకరించారు. బాధితురాలి కాళ్లు, చేతులు కదలకుండా పట్టుకున్నారు. తర్వాత మిగిలిన ఇద్దరూ అత్యాచారానికి ఒడిగట్టారు. అనంతరం బాధితురాలు

తమ విషయం బయటికి చెబుతుందేమోనని అనుమానం వారిలో మొదలైంది. ఒక వేళ అదే జరిగితే క్రిమినల్ కేసు నమోదు అవుతుందని భావించిన ఆ ముగ్గురూ ఆమెను హతమార్చడమే సరైందనుకున్నారు. దీంతో షేక్ షాబొద్దీన్, షేక్ మఖ్దుం ఆమె చేతులు, కాళ్లను గట్టిగా పట్టుకోగా.. షేక్ బాబు తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు. ఆ తర్వాత గొంతు కోశాడు. తీవ్ర రక్తస్రావంతో సమత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆమె చనిపోయింది అని నిర్ధారించుకున్న ముగ్గురూ.. ఆమె వద్ద ఉన్న రూ. 200 తీసుకుని పారిపోయారు.

#### పక్కాగా ఆధారాలు సేకరించి ఛార్జిషీట్

ఈ ఘటన జరిగిన మూడు రోజుల తర్వాత ముగ్గురు నిందితులను పోలీసులు ఆసిఫాబాద్‌లో అరెస్టు చేశారు. సమతను కత్తితో పొడిచిన సమయంలో ఆమె చేతి వేళ్లపై, మెడపై, ఇతర శరీర భాగాలపై కత్తి గాయాలయ్యాయి. నిందితులు వాడింది కోళ్లు కోసే కత్తి అని.. దీని పొడవు 29 సెంటిమీటర్లు అని పోలీసులు గుర్తించారు. నిందితుల క్రూరత్వం గురించి పోలీసులు సాక్ష్యాధారాలతో సహా ఆదిలాబాద్‌లోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో మొత్తం 96 పేజీల నివేదికను సమర్పించారు. 44 మంది సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేయడంతో పాటు శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఫోరెన్సిక్, డీఎన్ఏ నివేదికల్ని పొందుపరిచారు. 96 పేజీల నివేదికలో 13 పేజీలు ఛార్జిషీట్ కాగా, మిగతా పేజీల్లో సాక్షుల వాంగ్మూలాలు, ఫోరెన్సిక్ నివేదికలు, పంచనామా వివరాలు ఉన్నాయి. నిందితులు ముగ్గురు హత్యాచారం సమయంలో వేసుకున్న దుస్తులు, వాడిన కత్తి, మృతురాలి మొబైల్ ఫోన్, రూ. 200 నగదును న్యాయస్థానానికి సమర్పించారు. నిందితుల దుస్తులపై ఉన్న రక్తపు మరకల నమూనాలు, బాధితురాలు ధరించిన చీరతో పాటు నిందితుల లోదుస్తులకు అంటిన వీర్యకణాన్ని ధ్రువీకరించే ఫోరెన్సిక్ నివేదికను అందజేశారు. ఘటనాస్థలం నుంచి సేకరించిన బాధితురాలి చీరపై ఉన్న వీర్యకణాలు, నిందితుల రక్తపు నమూనాలతో సరిపోల్చే డీఎన్ఏ నివేదికల్ని సమర్పించారు.

#### నిందితుల తరపున వాదనకు నిరాకరణ

ఈ అమానవీయ ఘటనపై స్పందించిన ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు నిందితుల తరపున వాదించబోమని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అందుకు అనుగుణంగానే న్యాయవాదులెవరూ ముందుకు రాలేదు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ ప్రారంభమైన నేపథ్యంలో నిందితుల తరపున వాదించేందుకు న్యాయవాదులు ఎవరూ ముందుకు రాకపోవడంతో కోర్టు జోక్యం చేసుకుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ నుంచి నిందితుల తరపున వాదించడానికి కోర్టు న్యాయవాదిని నియమించింది. సీనియర్ న్యాయవాది ఏ.ఏ. రహీం నిందితుల తరపున వాదించారు. నిందితుల తరపున వాదించొద్దని బార్ అసోసియేషన్ తీర్మానించినప్పటికీ కోర్టు ఆదేశాల మేరకు అంగీకరించాల్సి వచ్చిందని రహీం పేర్కొన్నారు.

## నేటినుంచి ఉద్యోగుల సమ్మె

### రెండు రోజుల పాటు మూతపడనున్న బ్యాంకులు

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): తమ వేతనాలను సవరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జాతీయ బ్యాంకుల ఉద్యోగులు సమ్మె బాట పట్టనున్నారు. దీంతో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా బ్యాంకులు మూత పడనున్నాయి. బ్యాంకు ఉద్యోగుల వేతనాలు 20శాతం పెంచాలని ప్రధాన కార్మిక కమిషనర్‌తో తాజాగా యునైటెడ్ ఫోరమ్ ఫర్ బ్యాంక్ యూనియన్స్ నాయకులు జరిపిన చర్యలు విఫలవయ్యాయి. దీంతో ఈనెల 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో అంటే శుక్రవారం, శనివారం దేశ వ్యాప్తంగా రెండు రోజుల సమ్మెకు పిలుపునిచ్చినట్లు ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి. తమ సమ్మెతో ప్రభుత్వం దిగిరాకపోతే, మార్చి 11 నుంచి మూడు రోజుల సమ్మెకు దిగుతామని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు హెచ్చరించారు.

## రైతులకు తెలంగాణ సహకార బ్యాంకు ఊతం

### పంటరుణాల పరిమితి పెంచుతూ నిర్ణయం

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): వివిధ పంట రుణాల పరిమితి పెంపుపై తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. డ్రాగన్ ఫ్రూట్‌కు ఎకరానికి రూ. 4.25 లక్షలు, పసుపు ఎకరానికి రూ. 60 వేల నుంచి రూ. 68 వేలు, వరి ఎకరానికి రూ. 34 వేల నుంచి రూ. 38 వేలు, పత్తి ఎకరానికి రూ. 35 వేల నుంచి రూ. 38 వేలకు పంట రుణాలు పరిమితి పెంచుతున్నట్లు కో ఆపరేటివ్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. రైతులు పంట పెట్టుబడికి ఇబ్బంది పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంక్ వివరణ ఇచ్చింది. ఆర్గానిక్ పంటల ప్రోత్సాహానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు బ్యాంక్ తెలిపింది. కో ఆపరేటివ్ బ్యాంకు తాజా నిర్ణయంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్,బిజెపిల పని అయిపోయింది



### ఊ..అంటే అధికారం మాదే అంటారు
### మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో సత్తా ఏంటో తేలింది
### ఛైర్మన్లు, మేయర్ల సమావేశంలో మంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): బీజేపీ ఒకట్రెండు మున్సిపాలిటీలు గెలిచి ఎగిరెగిరి పడుతున్నదని...ఊ అంటే మేమే అధికారంలోకి వస్తామని ఆ పార్టీ నేతలు ఎగురుతున్నారని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,

మంత్రి కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్,బీజెపిలు పదేపదే విమర్శిస్తూ ప్రజల తీర్పును అపహాస్యం చేస్తున్నాయని మండిపడ్డారు. వీరి పని అయిపోయిందని, వీరివల్ల ఒరిగేదేమీ లేదన్నారు. ఇటీవల కొత్తగా ఎన్నికైన మున్సిపల్ మేయర్లు, ఛైర్మన్లతో కెటిఆర్ తెలంగాణ భవన్లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డిపై పదునైన విమర్శలు చేశారు. కేసీఆర్ గారికి తెలంగాణలో ఏ వాగు ఎక్కడ ఉందో ఏ వంక ఎక్కడ ఉందో ఏ డొంక ఎక్కడ ఉందో, ఏ నది ఎక్కడ ఉందో, ఏ చెరువు ఎక్కడ ఉందో పూర్తిస్థాయిలో అన్నీ తెలుసని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ఈ నది నుండి, ఈ చెరువు నుండి నీళ్లు ఇస్తామని అసెంబ్లీలో చెప్పే సమయంలో మధ్యలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చేయి లేపితే స్పీకర్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి అవకాశం ఇచ్చారని ఉత్తమ్ కుమార్ రెడ్డి లేచి నిలబడ్డారని ఆ సమయంలో అధికార పార్టీ సభ్యులందరూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏవైనా మంచి పాయింట్లు చెబుతారని అనుకున్నామని, లేదంటే ప్రభుత్వంపై ఏవైనా విమర్శలు చేస్తారేమో అని ఊహించామని కేటీఆర్ చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి లేచి ఈ ముఖ్యమంత్రి గారు నీళ్ల మీద మాట్లాడతారని తమకు తెలియదని ప్రిపేరై రాలేదని చెప్పారని, అసెంబ్లీకి ప్రిపేరై రాలేదంటే పరీక్షకు పోయిన పిల్లగాడు పరీక్షకు వచ్చిన తరువాత ఔట్ ఆఫ్ సిలబస్ ప్రశ్నలు ఇచ్చారు... నాకు తెలవదు అంటే ఎట్లుంటదో ఉత్తమ్ కుమార్ రెడ్డి కథ కూడా అదే విధంగా ఉందని కేటీఆర్ అన్నారు. అక్కడ అసెంబ్లీలో ప్రిపేరై రాలేదని అంటారని ఇక్కడ ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక ఎన్నికలకు తయారుగా లేమని చెబుతారని విమర్శలు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా ఏ మున్సిపాలిటీలోనైనా అన్ని కులాల నాయకులు ఉంటారని, అన్ని మతాల నాయకులు ఉంటారని ఉత్తమ్ కుమార్ రెడ్డి మాత్రం మా పార్టీలో పోటీ ఎక్కువగా ఉందని వేం మొత్తం తయారు చేసుకోవాలి... టైం కావాలి.. అని చెబుతారని కేటీఆర్ అన్నారు. 3,148 వార్డులకు ఎన్నికలు జరిగితే 8,900మంది టీఆర్ఎస్ తరపున నామినేషన్లు వేశారని అన్నారు. కాంగ్రెస్ లో కూడా పోటీ ఇలానే ఉంటుందేమో అనుకుంటే ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వాలన్నా కూడా 800 చోట్ల కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే లేరని బీ ఫాంలు ఇస్తామంటే కూడా తీసుకునే దిక్కు లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే కాంగ్రెస్, బీజేపీలకు 1200 వార్డుల్లో అభ్యర్థులే లేరన్నారు. 92 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలిచామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో డబ్బుతో గెలిచామనడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఓట్లేసిన ప్రజలను ఉత్తమ్, లక్ష్మణ్ అవమానిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడితే ఈవీఎంలే కారణమని లొల్లి చేశారు.. మున్సిపల్, పరిషత్ ఎన్నికల ఫలితాలపై ఏం చెబుతారు? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఉత్తమ్‌కు అన్ని వ్యవస్థలపై నమ్మకం పోయింది..ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మడం లేదు..ఇంట్లో కూర్చోవడం బెటర్ అని వ్యాఖ్యానించారు.

# నేటి నుంచే పార్లమెంటు సమావేశాలు

### రాష్ట్రపతి ప్రసంగం,బడ్జెట్ ఆమోదమే కీలకం
### బడ్జెట్ సమావేశాలపై సర్వత్రా ఉత్కంఠ

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమయ్యింది. శుక్రవారం నుంచి పార్లమెంట్ ప్రారంభం కానుంది.ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగిస్తారు. ఈ

మేరకు ప్రభుత్వ ప్రాధామ్యాలను వివరిస్తారు. ఇకపోతే శుక్రవారం నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. మధ్యలో ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు విరామం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం, బ్జడెట్, ఆర్థిక పద్దులపై చర్చ, ఓటింగ్‌కే అధిక సమయం పడుతుంది. మరోవైపు... కేంద్ర ప్రభుత్వం వద్ద ఇప్పటికే 42 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వ్యక్తిగత సమాచార (డేటా) పరిరక్షణ, పారిశ్రామిక సంబంధాల కోడ్, సరోగసీ, సంస్కృత యూనివర్సిటీలు, యాంటీ మారిటైమ్ పైరసీ బిల్లు, డీఎన్ఏ, సామాజిక భద్రతా కోడ్ మొదలైన బిల్లులపై పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉంది. మరోవైపు... సీఏఏ, ఎన్‌పీఆర్, ఎన్నార్సీపై భగ్గుమంటున్న విపక్షాలు ఉభయ సభల్లో ఆందోళనలు చేసే అవకాశమూ ఉంది. ఇదిలావుంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ 5 శాతంగానే ఉండొచ్చని వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ అంచనా వేసింది. తమ ఆర్థిక ముఖచిత్రం సర్వేలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) అంచనాలకు తగ్గట్లుగా వృద్ధిరేటు అంచనాల్ని వెల్లడించింది. వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో వృద్ధిరేటు 2.6 శాతంగా ఉండొచ్చన్న ఫిక్కీ.. పరిశ్రమ, సేవా రంగాల్లో 3.5 శాతం, 7.2 శాతంగా అంచనా వేసింది. ఇదిలావుంటే ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో దేశ వృద్ధిరేటు 4.7 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది. అంతకుముందు త్రైమాసికంలో 4.5 శాతంగానే ఉన్న విషయం తెలిసిందే. తొలి త్రైమాసికంలో 5 శాతంగా ఉన్నది. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరం (2020-21)లో దేశ జీడీపీ 5.5 శాతంగా నమోదు కావచ్చని ఫిక్కీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఈసారితో పోల్చితే 0.5 శాతం పెరుగడానికి వీలుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. మరోవైపు ఎగుమతులు మరింత తగ్గవచ్చని, ఈ ఆర్థిక సంవత్సరం గతంతో పోల్చితే 2.1 శాతం మేర పడిపోవచ్చని ఫిక్కీ అంచనా వేసింది. దిగుమతులు సైతం 5.5 శాతం తగ్గవచ్చని చెప్పింది. ఇక కరెంట్ ఖాతాలోటు జీడీ పీలో 1.4 శాతానికి పెరి గే వీలుందన్నది. ఈ అంచనాల నేపథ్యంలో బడ్జెట్ ఎలా ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది.

## బాసరలో ఘనంగా వసంతపంచమి వేడుకలు

### భారీగా తరలివచ్చిన భక్తులు

నిర్మల్,జనవరి30(ఆర్ఎన్ఎ): బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి.

అర్ధరాత్రి ఒంటిగంటకు వేద పండితులు అమ్మవారికి అభిషేకంతో ఉత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం అర్చకులు అమ్మవారికి మంగళ వాయిద్య సేవ, సుప్రభాతం, హారతి నిర్వహించారు. ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారి ఆలయానికి అధిక సంఖ్యంలో భక్తులు రావడంతో రద్దీ ఏర్పడింది. తెల్లవారుజామున 3 గంటల నుంచే ప్రత్యేక అక్షరాభ్యాసాలు ప్రారంభవయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా వచ్చిన భక్తులు పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించారు.

## సిద్ధాంతాలను తుంగలో తొక్కారు

### –పార్టీ నేతలపై మండిపడ్డ వీహెచ్

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్‌పై ఆ పార్టీ సీనియర్ నేత వీహెచ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల నుంచి పక్కకు వెళ్తోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సిద్ధాంతాలకు విరుద్ధంగా వెళ్లి పొరపాటు చేశారని పేర్కొన్నారు. కొన్ని చోట్ల బీజేపీతో పొత్తుపెట్టుకుని తప్పు చేశామని వీహెచ్ స్పష్టం చేశారు. గాంధీని చంపిన గాడ్సే వారసత్వ పార్టీతో ఎలా చేయి కలుపుతారని ప్రశ్నించారు. ఒక సీటు పోతే పోనివ్వండని.. పార్టీ సిద్ధాంతాలను తుంగలో తొక్కొద్దని వీహెచ్ పేర్కొన్నారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ ద్రోహుల పై పోరాడిన
సాహసి యని 'పరమ వీర చక్రము' నిడుచున్
కావాళ్ళ ప్రయోగించి జనుల
సాహస్రుని 'సోమనాధ శర్మ' ను గాంచెను!!



(జనవరి 31 పరమవీర చక్ర మందుకున్న సోమనాధ శర్మ జననం)

–రాధశ్రీ

సెల్: 9494481210

# మేడారంలో పటిష్టంగా ఏర్పాట్లు

### –భక్తులకు అందుబాటులో సౌకర్యాలు

ములుగు,జనవరి30(ఆర్ఎన్ఎ): మేడారం సమ్మక్క–సారలమ్మలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. భక్తులకు వసతుల కల్పనలో ఎలాంటి లోట్లు ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు.అనేక వ్యయ, ప్రయాసాలకోర్చి తల్లులను కొలిచేందుకు వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్న విషయం గుర్తుంచుకుని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు జరిగాయని అన్నారు. అటవీప్రాంతం కావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అడవిలో పోలీసులు అక్కడ కనిపెట్టుకుని ఉంటాన్నారు. గద్దెలవద్ద జనం తోపులాట లేకుండా పటిష్టి ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరలో అత్యంత ముఖ్యమైన అంశం పరిశుభ్రతని, దీనికోసం ఎప్పటికప్పుడు సిబ్బంది టీమ్‌లుగా ఏర్పడి, షిఫ్టుల పద్దతిలో పనిచేస్తారని అన్నారు. ఈ మేరకు అధికారులకు సూచించామని అన్నారు. అదేవిధంగా మేడారంలోని ప్రధాన రోడ్లలో జనం తాకిడి పెరగడం వల్ల వచ్చే దుమ్ము లేవకుండా ఎప్పటికప్పుడు నీటితో తడుడం కోసం ఏర్పాట్లు చేశామని అన్నారు. మేడారం అమ్మవార్ల గద్దెల వద్ద జేబుదొంగలు లేకుండా నిఘాను పటిష్టం చేశారు. తోపులాట జరగకుండా ముందు జాగ్రత్త చర్యలకు ప్రణాళిక రూపొందించారు. మేడారం జాతరలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుక వచ్చిన అధికారులు, సిబ్బందికి కావల్సిన వసతులు కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. భక్తులకు వసతులు కల్పించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం, అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించామని చెప్పారు. గతంకంటే మెరుగైన సేవలందించేలా చర్యలు ఉన్నాయని అన్నారు. మేడారం జాతర సందర్భంగా పర్యాటక శాఖ మేడారంలో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. భక్తులు విడిది చేయడానికి ఆధునిక గుడారాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో ఇక్కడికి వచ్చిన వారిని ఇవి ఆకర్శిస్తున్నాయి. గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం మేడారంలో ఆధునిక గుడారాల నిర్మాణాన్ని చేపట్టింది. కుటుంబాలతో మేడారం చేరుకునే భక్తులు చాలామంది ఇక్కడ క్లాత్ టెంట్లు, ప్లాస్టిక్ కవర్లతో తాత్కాలిక గుడారాలు ఏర్పాటు చేసుకుంటారు. సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్న తర్వాత మేడారం నుంచి తిరుగుముఖం పడుతారు. తాము విడిది చేయడానికి మేడారంలో సరైన వసతులు లేవని అంటుటున్న వారికి ఇవి అందుబాటులోకి వచ్చాయి. సంపన్నుల ప్రతిపాదనలను పర్యాటక శాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో మేడారంలో ఓపెన్ ఎయిర్ థియేటర్‌తోపాటు ఆధునిక గుడారాల నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం రూ.80లక్షలు మంజూరు చేసింది. ఈ గుడారాలు సేదదీరడానికి అన్ని హంగులతో రూపొందించారు.

# మంచినీటి వృథాపై ప్రజలకు అవగాహన

### ఈ మేరకు ఎన్జీవోలలో కలసి కార్యాచరణ
### వాటర్‌బోర్డు సమీక్షలో ఎండీ దానకిషోర్

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): నగరంలో సరఫరా చేస్తున్న మంచినీటి వృథాను అరికట్టేందుకు.. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'వాక్' నిర్వహించనున్నట్లు వాటర్‌బోర్డు ఎండీ దానకిషోర్ తెలిపారు. నీటివృథాను అరికట్టడం ద్వారా మరిన్ని ప్రాంతాలకు నీటిని సరఫరా చేయొచ్చని, రానున్న రోజుల్లో నీటి ఎద్దడిని ఎదుర్కోవచ్చని బోర్డు ఆలోచనగా ఉంది. ఈ వాక్ ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఆరు నెలల పాటు కొనసాగుతుందని దానికిషోర్ వివరిం చారు. ఈ మేరకు ఎంపిక చేసిన ఎన్జీవో బృందాల ప్రతినిధుల ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ వాటర్‌బోర్డు సరఫరా చేస్తున్న తాగునీటిలో లెక్కకు రాకుండా పోతున్న దాదాపు 40 శాతం నీటిని వృథాను అరికట్టేందుకు రూపొందించిన వాటర్ లీడర్ షిప్ అండ్ కన్సర్వేషన్ (వాక్) ప్రయో గాత్మకంగా సనత్‌నగర్‌లో నిర్వహించగా సత్ఫలితాలు వచ్చాయని, కొంత మేర నీటి వృథా తగ్గిందని తెలిపారు. ఇంకా సమర్థవంతం గా కార్యక్రమాలు చేపడితే మరింత నీటి వృథాను పూర్తిగా తగ్గించవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో నగరవ్యా ప్తంగా వాక్ చేపట్టాలని నిర్ణయించామ న్నారు. వాక్‌లో భాగంగా మంచినీరు అధికంగా వృథా అవుతున్న ప్రాంతాల్లో వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి, మంచినీటి ప్రాముఖ్యంను వివరించి నీటి వృథాను అరికట్టేందుకు ప్రజల్లో చైతన్యం కలిగిస్తారని తెలిపారు. దీని ద్వారా 38 శాతంగా ఉన్న ఎన్ఆర్‌డబ్ల్యూ 35 శాతానికి తగ్గించేందుకు ఆస్కారముంటుందన్నారు. ఈ వాక్ కార్యక్రమంలో 16 ఎన్జీఓలు, 300ల మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. వాటర్‌బోర్డు అధికారులు, లైన్‌మన్లు, వలంటీర్లు, మహిళా తదితర సంఘాలతో నీటి వృథా అయ్యే ప్రాం తాలను గుర్తించి ఇంటింటికి రంగు లను కేటాయిస్తారు. వాటర్‌బోర్డులో డీజీఎం లు, మేనేజర్లకు ఎస్టీపీల నిర్మాణం, వాటి వివిధ దశల నిర్వహణ పద్ధతులపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వాటర్ బోర్డులోని సుమారు 200 మంది అధికారులను ఏడు బృందాలుగా.. ఒక్కో బృందానికి ఒక్కో రోజు లింగంకుంట, చందానగర్‌లో నిర్మాణం జరుగుతున్న 30 ఎంఎల్డీ ఎస్టీపీ నిర్మాణం, పలు దశలను ఎస్టీపీ సీజీఎమ్ ప్రసన్న కుమార్ ప్రత్యక్షంగా వివరించారు. వినియోగంలో ఉన్న లింగంకుంట ఎస్టీపీలో మురుగు శుద్ధి పక్రియ, దశలు, సాంకేతిక వివరాలను అధికారులు పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

### –శ్రీరాంపూర్‌లో కార్మికుడి మృతి

రంగారెడ్డి,జనవరి30(ఆర్ఎన్ఎ): తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి వద్ద గురువారం ఉదయం రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. రెండు బైక్‌లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇదిలావుంటే మంచిర్యాల జిల్లా శ్రీరాం పూర్‌లో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉమేష్ అనే ఆర్కే-6 గని బదిలీ వర్కర్ మృతి చెందాడు. ఆర్కే-6 గనిలో రెండవ బదిలీ ముగించుకుని బైక్‌పై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆర్కే-5 గని వద్ద ఉమేష్ బైక్.. అగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

## హర్యానాలో మరో ఘోరం

### ఆశ్రమంలో మైనర్లపై అత్యాచారం

చండీఘడ్,జనవరి30(ఆర్ఎన్ఎ): ఇక్కడి కల్క ప్రాంతంలోని ఒక ఆశ్రమంలో ఇద్దరు మైనర్ బాలికలు అత్యాచారానికి గురయ్యారు. వీరిపై ఆ ఆశ్రమం స్వామిజీయే అత్యాచారం జరిపినట్లు పోలీసులకు ఫిర్యాదు అందించింది. వరుసగా మూడురోజుల పాటు ఆ మైనర్ బాలికలపై అత్యాచారం జరిగినట్లు పోలీసులు చెప్పారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బద్దికి చెందిన ఈ ఇద్దరు మైనర్ బాలికలపై ఆశ్రమంలోనే స్వామిజీ అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.

## ఎంపి బిజెపి ఎమ్మెల్యే ఉనత్వాల్ మరణం–బిజెపి నేతల దిగ్భ్రాంతి

భోపాల్,జనవరి30(ఆర్ఎన్ఎ): మధ్యప్రదేశ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, ఎంఎల్ఎ మనోహర్ ఉన్‌త్వాల్ అనారోగ్యంతో కన్నుమూశారు. గతకొంతకాలంగా మెదడు రక్తస్రావంతో బాధపడుతున్న ఉన్‌త్వాల్ ఢిల్లీలోని మేదాంత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించారు. ఆయన మరణ వార్త విని బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు షాక్ గురయ్యారు. దీంతో భోపాల్ లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు చేరుకుంటున్నారు. కాగా, 2014 పార్లమెంటు ఎన్నికలలో దేవాస్ నియోజకవర్గం నుండి గెలుపొందిన మనోహర్ ఉన్‌త్వాల్.. 2018లో జరిగిన మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ అగర్ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా పోటీ చేసి గెలుపొందారు. దీంతో మనోహర్ ఉన్త్వాల్ లోక్‌సభకు రాజీనామా చేసి అగర్ ఎంఎల్ఎగా కొనసాగుతున్నారు.

# ఇదీ శతాబ్దుల వ్యవసాయ స్మృతి!

నేటినిజం

శుక్రవారం 31-1-2020

గత సంవత్సరం మే నెలలో పాకిస్తాన్ వైపునుంచి నీలం రంగు మేఘాల సమూహంవలె మిడతలు చొఅబడినాయట. జూలై, సెప్టెంబర్ నెలలో 'రంగు'మారింది. గులాబీ రంగులోకి మిడతలు పంటలపై పడి పువ్వులను, గింజలను తినేశాయి. రాజస్థాన్ శలభ నియంత్రణ మండలి' - లోకస్ట్ కంట్రోల్ ఆర్గనైజేషన్- ఎల్‌సిఓ- అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు సరైన నిరోధక చర్యలను తీసుకొనలేక పోయారన్నది ఆరోపణ. పంటలపై 'క్రిమిసంహార రసాయనాల'ను పిచ్చికారీ చేయించడం మినహా ఈ అధికారులు చేయగలిగింది లేదు! 'మిడతలు' ఈ 'రసాయన సహితంగా' పంటలను మెక్కేశాయి. అందువల్ల మిడతల నిరోధానికి, నిర్మూలనకు ప్రత్యామ్నాయ పద్ధతులను అన్వేషించవలసి ఉందన్నది రైతులు చెప్పిన మాట! ఈ మిడతల ఉత్పత్తి మన రాజస్థాన్‌కు సమీపంలోని పాకిస్తాన్ ప్రాంతంలో భారీగా జరిగిందట! ఈ 'మిడతల'ను అక్కడికక్కడే పాకిస్తాన్ ప్రభుత్వం నిర్మూలించి ఉండాలి! మేనెల నుంచి పెద్దపెద్ద సమూహాల మిడతలు బయలుదేరి మన దేశం వైపుగా పయనించినప్పటికీ పాకిస్తాన్ అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా ఈ ఉత్పాదక కేంద్రంలనుంచి మరింత పెద్ద సంఖ్యలో మిడతలు వచ్చి పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వంతో 'నిరోధం', 'నిర్మూలన'గురించి చర్చించాలన్నది రాజస్థాన్ రైతులు చేసిన నివేదన...గుజరాత్‌లోకి, రాజస్థాన్‌లోకి అరవై ఏళ్ల క్రితం మిడతలు పెద్దఎత్తున చొఅబడి దాదాపు పదకొండు వేల ఎకరాలలోని పంటలను ధ్వంసం చేశాయట!

దేశమంతటా కూడ "పంటలను మిడతలు పాడుచేయడం" శతాబ్దుల వ్యవసాయ స్మృతి! పక్షులను, కోతులను పంటలు పాడుచేయకుండా చప్పుడుచేసి తోలేయవచ్చు. కానీ 'మిడతల'ను తోలడం అసంభవం. మిడతలు పంటలలో చొఅబడి మొక్కలపై తిష్ఠవేస్తాయి. అవి నేలకు దిగిన సమయంలో మాత్రమే కప్పలు వాటిని భోంచేస్తాయి. మానవ ప్రయత్నానికి అతీతమైన ప్రాకృతిక ప్రమాదాలు 'ఈతి'బాధలు.

ఈతి బాధలలో 'మిడతల' దాడి ప్రధానమైనది. చాలా ఎక్కువగా వర్షం కురవడం అసలు కురవకపోవడం, ఎలుకలు విస్తరించడం, మిడతలు దాడి చేయడం, చిలకలు కొరికి వేయడం- ఈ ఐదు ఈతి బాధలు. వీటికితోడు ఆరవ బాధ ప్రభుత్వం అక్రమంగా జనజీవన వ్యవహారాలలో జోక్యం చేసుంకొనడం! ఈ ఆరు ఈతి బాధలు.. సేంద్రియ పద్ధతులలో వ్యవసాయం జరగడం యుగయుగాల చరిత్ర! ఈ చరిత్రలో కూడ పంటలను 'మిడతలు'ఆరగించడం భాగం! కానీ సేంద్రియ పద్ధతులు మూలపడినాయి. అడవులు, ఆవులు హత్యకు గురికావడం ఇందుకు కారణం. సంప్రదాయ సిద్ధమైన ఎఱువులు కనుమరుగు కావడానికి కారణం అడవుల నిర్మూలన, గోసంతతి నిర్మూలన! ఫలితంగా కృత్రిమ రసాయన విషాలను ఎఱువులుగా, క్రిమినాశక ఔషధాలు వాడవలసి వస్తోంది! ఈ రసాయన విషాలు నిర్మూలించకూడని జీవజాలాన్ని కూడ నిర్మూలించాయి.

ఫలితంగా విష క్రిమికీటకాలను 'మింగి'పంటలను కాపాడే జీవజాలం కూడ నిర్మూలనకు గురిఅయింది! 'మిడతలు' మితిమీరి "దురాక్రమించడానికి" ఇదీ కారణం. "జన్యు పరివర్తన"వల్ల ఏర్పడుతున్న "మహాసంకర"- జిఎమ్- పంటల వల్ల కూడ రంగురంగుల రకాల పురుగులు, ఈగలు, మిడతలు, దోమలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ కొత్త రకం వింత కీటకాలు 'జిఎమ్'పంటలను తినేస్తున్నాయి!- 'బిటి'పంటను గులాబి రంగు పురుగులు ధ్వంసం చేయడం ఒక ఉదాహరణ-! అంతటితో ఆగడం లేదు, ఈ వింత క్రిములు, రంగురంగుల కీటకాలు విస్తరించి అన్ని పంటలపై దాడులు చేస్తున్నాయి. అందువల్ల సేంద్రియ వ్యవసాయాన్ని, అడవులను, ఆవులను పునరుద్ధరించాలన్నది పాలకులు, ప్రజలు నేర్వవలసిన గుణపాఠం...




## రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 2.0 పై అవగాహన కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 30: రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 2.0 పై ఈ రోజు హైదరాబాద్‌లోని కవాడిగుడలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయంలో అవగాహన కార్యశాల జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ దక్షిణ ప్రాంత డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ "కళాకారులు వారి ప్రతిభ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలలో అవగాహనను పెంచవచ్చని అన్నారు. కళాకారులు, ప్రదర్శన బృందాలు పాట, నాటకం రూపంలో ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని మారుమూల ప్రాంతాల ప్రజలకు వ్యాప్తి చేయడానికి సహాయపడాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఇమ్యునైజేషన్ అధికారి శ్రీ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక ఆరోగ్య కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ పథకాలను అమలు చేస్తోందని, మాతా -శిశు మరణాల నిష్పత్తి భారత ప్రభుత్వానికి ప్రధాన ఆందోళనగా ఉండేదని, 1985 లో యునివర్సల్ ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం వలన దేశంలోని పిల్లలందరికీ టీకాల ప్రయోజనాలను అందించడం జరిగిందని ఆయన అన్నారు.క్షయ, మెనింజైటిస్, మీజిల్స్, హెపటైటిస్ బి, టెటానస్, కోరింత దగ్గు, పోలియోమైలిటిస్ మరియు డిఫ్తీరియా వంటి వ్యాక్సిన్ ద్వారా నివారించగల 8 వ్యాధుల బారి నుండి 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "ది ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 2.0" ను ప్రారంభించారని ఆయన తెలిపారు.

వ్యాక్సిన్ ద్వారా నివారించగలిగే వ్యాధుల వలన చాలా తీవ్రమైన సమస్యలు ఉధ్భవిస్తాయని , రోగనిరోధకత ద్వారా వీటిని నివారించవచ్చని భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ మెడోజు అన్నారు. పోలియోను ప్రభుత్వం నిర్మూలించిందని, వ్యాక్సిన్ ద్వారా నివారించగల డిఫ్తీరియా, క్షయవ్యాధి వంటి వ్యాధులను నిర్మూలించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

డాక్టర్ పి. నరహరి డిప్యూటీ డైరెక్టర్, మాస్ మీడియా ఒ కమ్యూనికేషన్ ఆఫీసర్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ తెలంగాణ ప్రభుత్వం, యునిసెఫ్ కు చెందిన రవికాంత్, కె. ఉమా శంకర్ ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 2.0 కార్యక్రమం పై అవగాహన కల్పించారు.భారత లక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ఓబి, శ్రీ హరి బాబు అసిస్టెంట్ డైరెక్టర్, నల్గొండ, నిజామాబాద్, వరంగల్‌కు చెందిన ఫీల్డ్ పబ్లిసిటీ అధికారులతో పాటు ఆర్ఓబికి చెందిన ఫీల్డ్ అధికారులు, ఆర్ఓబి సాంస్కృతిక బృందాల నుంచి 30 మంది ఆర్టిస్టులు ఈ కార్యశాలలో పాల్గొన్నారు.

## పిల్లల చదువుపై తల్లిదండ్రులకు లేఖ..!

### -జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత రావు.

సంగారెడ్డి జనవరి 30 (నేటినిజం ప్రతినిధి)కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్ని అయినా చేరుకోవచ్చు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేందుకు బాగా చదవాలి. అని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు తెలిపారు.పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించేలా విద్యార్థులను ప్రోత్సహించాలి అని కలెక్టర్ సంకలిపించారు. ఈ సవంత్సరము తెలంగాణ రాష్ట్రములో ప్రధమ స్థానము లో సంగారెడ్డి జిల్లా నిలవాలని .ఇందులో భాగంగా తల్లిదండ్రులుకు, ఉపాధ్యాయులకు, ఉత్తరమునకు శ్రీకారం చుట్టారు . విద్యార్థులకు మార్కులు శాశ్వతము కాదు అని వారిలో ప్రేరణ కలిగించే చదివించేలా చుడాలని అన్నారు . ఉత్తమమైన విజ్ఞానం సంపదను వారి ముందు ఉంచుదాము అని అన్నారు మార్కులు ర్యాంకు లే కాదు విద్యార్థుల లో దాగి వున్నా మొత్తము ప్రతిభ కి సూచిక కాదు అన్నా సత్యాన్ని మనము అందరము గుర్తిదాము సమాజ నిర్మాణానికి వారి పాత్ర ఏమిటో తెలియ చెప్పడము వారికీ మన భాద్యత అని అన్నారు ఆ దిశా గా వారిలో దాగున్న ప్రతిభ ని వెలికి తీసేందుకు సంకల్పిద్దాము . పదో తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ చూపేలా ప్రేరణ కలిగిద్దాము .మార్కులు రానంత మాత్రాన్న ర్యాంకులు సాదించిన అంత్ర మాత్రాన వారిలో మరో అత్యద్భుత ప్రతిభ దాగిలేదనే నిర్ణయానికి రావద్దు అని మనవి .అని తెలిపినారు .మంచి మనసు తో సంకల్పము తో పదో తరగతి పరీక్షలకు పిల్లలని సిద్దము చేద్దాము అని జిల్లా కలెక్టర్ తెలిపినారు . '

# అమరావతిని దాటని రాజధాని ఆందోళనలు

హైదరాబాద్, జనవరి 30:తాను చేపట్టిన ఎపికి మూడు రాజధాలు అన్న విధానంలో సిఎం వైఎస్ జగన్ పట్టుదలతో ఉన్నారు. అమరావతిలో భారీగా భూముల సేకరణ జరిగిందని, రియల్ మాఫియా చేరిందన్న ఏకైక ఆరోపణతో ఈ విధానాన్ని తీసుకుని వచ్చారని స్పష్టం అవుతోంది. ఇకపోతే మూడు రాజధానులపై కేవలం ఒక్క అమరావతి ప్రాంత గ్రామాల్లోనే ఆందోళనలు సాగడం కూడా జగన్‌కు కలసి వస్తోంది. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో పెద్దగా దీనిపై స్పందన రావడం లేదు. రాజధాని అంశంతో భావోద్వేగం ఉందో లేదో కానీ బాహాటంగా అయితే ఎక్కడా పెద్దగా కనిపించలేదు. నేరుగా తమకు ప్రభావితం కాగలదని భావిస్తున్న అమరావతి ప్రాంత రైతులు తప్ప మరెక్కడా పెద్ద కదలిక లేదు. అమరావతికి మద్దతుగా తెలుగుదేశం సారధ్యంలో అక్కడక్కడా జరిగిన ఆందోళనలు దానికి పోటీగా వైజాగ్‌కు మద్దతుగా అక్కడక్కడా వైసిపీ సారధ్యంలో జరిగిన ప్రదర్శనలు తప్ప గట్టిగా ఎక్కడా ఏమీ కనిపించలేదు. జలదీక్షలు, బందులు,ర్యాలీలు, విమర్శలు అన్నీ కూడా కేవలం అమరావతి ప్రాంత ప్రజల చుట్టే సాగుతున్నాయి. ఇకపోతే చంద్రబాబు అభిమానులకు మాత్రం ఇదేదో ఉపద్రవం జరిగిపోయినట్టు అనిపిస్తోంది. హైదరాబాద్ వదిలి వచ్చినపుడు ఓటుకు నోటుపై చంద్రబాబు ఇరకాటంలో పడ్డారు. సమాధానం చెప్పడానికి కూడా జంకారు. ఇపుడు అమరావతి భూములు, ఇన్‌సైడ్ ట్రేడింగ్ విషయంలో కూడా తెలుగుదేశం భూముల కొనుగోలు అంశం వల్ల గట్టిగా మాట్లాడలేని స్థితిలో పడింది. దాన్ని బూచిగా చూపించి మొత్తంగా అమరావతి అనే ఓ రాజధాని నిర్మాణ ఆకాంక్షను దారి మళ్లించడం పాలకపక్షానికి సులువైపోయింది.

అసెంబ్లీలో జరిగిన చర్చల సరళి చూస్తే పూర్తి గా టిడిపి భూదందాను ఎండగట్టడంలో అధికార వైకాపా విజయం సాధించింది. అలాగే అమరావతిని తరలించడం లేదని, మరో రెండు రాజధాఉల్లో మరిన్ని కార్యక్రమాలను చేపడతామని విస్పష్టం చేసింది. సిఎంగా వైఎస్ జగన్ నిర్ణయం మంచిదా కాదా అనేదానికంటే గతంలో ఆమోదించిన దాన్ని తిరగదోడి కొత్త నిర్ణయం సందర్భమూ ప్రశ్నార్థకాలుగా మారాయి. అసెంబ్లీలో రాజధానిపై ఇప్పటివరకు అర్థవంతమైన చర్చ జరగలేదనే చెప్పాలి. దాని బదులు అసెంబ్లీని హైడ్రామాకు వేదిక చేయడం గమనించవచ్చు. గతంలో చంద్రబాబు అనుసరించిన బుల్‌డోజ్ విధానాలను ఇప్పుడు పదింతలు అమలు చేస్తూ బాబును అవహేళన చేయడానికి సమయాన్ని తీసుకుంటున్నారు. మొత్తంగా ఎపికి రాజధాని ఏదన్న చర్చ బయటప్రపంచంలో కూడా జరుగుతోంది. పెట్టుబడులు పెద్దగా రావడం లేదు. ఏపీకి రాజధాని విశాఖపట్నమా, అమరావతా.. ఒకటికి మించి రాజధానులున్న రాష్ట్రాలు ఉన్నాయా..ఉంటాయా అన్నది కూడా చర్చ సాగుతోంది. ఒాష్ట్ర విభజన జరిగి ఆరేళ్లవుతున్నా రాజధానిపై రచ్చ ఇంకా చట్టసభల్లో చర్చిస్తూనే ఉన్నారు. పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ సేవలందించే వెసులుబాటు ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు దాన్ని వదిలేసి అమరావతికి తరలివచ్చారు. ఉద్యోగులను బుజ్జగించి అందరినీ తరలించారు. తెరలపై చూపించిన రంగుల కలలాంటి రాజధానిలో ఒకమోస్తరు కూడా ఐదేళ్లలో పూర్తి చేయలేదు. కొన్ని భవంతులు పూర్తయ్యాయి. ఐకానిక్ భవంతులకు పునాదులు వేశారు. కానీ గ్రాఫిక్స్‌లో చూపించిన నగరం ఎక్కడా ఆవిష్కృతం కాలేదు. నిజానికి చెప్పాలంటే ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. వైకాపా ట్రాప్‌లో పడి కేంద్రంతో కయ్యానికి దిగిన బాబు అమరావతి నిర్మాణంపై పెద్దగా శ్రద్ద పెట్టలేదు. గత ఐదేళ్లలో కనీస వసతులతో చిన్న రాజధాని ఒకటి నిర్మించుకోలేక పోయారు. కేవలం భూకేటాయింపులకే ప్రాధాన్యం ఇచ్చారన్నది నిర్వాదాంశం. కనీసం సీడ్ కాపిటల్ వరకైనా కొంత రూపమిచ్చి ఇదిగో భవిష్యత్తు ఇలా ఉండబోతోందని చూపించేలా నిర్మాణాల పురోగతి అయితే చేపట్టలేదు.

ప్రభుత్వ ప్రైవేట్ ధనం కలిసి లక్షల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టుకు ఐదేళ్లలో ప్రభుత్వం పెట్టిన ఖర్చు ఐదు వేల కోట్ల పైచిలుకే నని ప్రభుత్వ లెక్కలు చెపుతున్నాయి. ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రభుత్వం పసుపు కుంకుమ పథకం కింద హడావుడిగా విడుదల చేసిన మొత్తమే దాదాపు నాలుగువేల కోట్లు. దీంతో తమకలల ప్రాజెక్టుకు వారు ఇవ్వాల్సినంత ప్రాధాన్యం ఇవ్వలేదన్న విమర్శలు వచ్చాయి. క్షేత్రస్థాయిలో అదే కనిపిస్తోంది. కేవలం మళ్లీ అధికారంలోకి వస్తామన్న ధీమాతో చంద్రబాబు అనేక అంశాలను నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు.

డిజైన్స్‌ను చర్చించడంతోనే పుణ్యకాలం కాస్తా గడిచిపోయింది. సింగపూర్,మలేషియా, జపాన్ ఇలా పేర్లు వల్లిస్తూ కాలయాపన చేయడం అన్నది జగన్ ప్రభుత్వానికి కలసివచ్చింది. కొత్త రాజధానిలో సౌకర్యాలు కల్పించు కుని స్థిరపడేలోపు పాలన సాగించడానికి ఉపయోగపడేలా కార్యాచరణ చేసి ఉంటే అమరావతిని తరలించాలన్న ఆలోచన జగన్‌కు వచ్చేది కాదు. కేంద్రం ప్రత్యేక హోదా మీద మాట తప్పినా గట్టిగా అడిగే నాధులు లేరు. రాజధానికి నిధులు తెచ్చే ప్రయత్నం సాగలేదు. పోలవరం కల పూర్తి కాలేదు. గత ప్రభుత్వ నిర్ణయాలన్నింటినీ తిరగదోడే వాతావరణంలో పెట్టుబడి దారుల విశ్వాసం పొందడం అంత సులభం కాదు. రేపొచ్చే ప్రభుత్వం వీళ్ల నిర్ణయాలకే కట్టుబడి ఉంటుందన్న భరోసా వారికి ఉండదు. ఒకసారి వైజాగ్‌లో రాజధాని ఏర్పాట్లు పూర్తయితే జగన్తిరిగి పెట్టుబడులు తెస్తారనిఅధికార వైకాపా చేస్తున్న ప్రచారంలో నిజాయితీ కనిపించడం లేదు. పాలకులు తాము కావాలనుకున్నట్టు కమిటీలు వేసుకుని నివేదికలు తెప్పించుకోగలరు. ఆ కమిటీలు ప్రజల సర్వతోముఖాభివృద్ధికి సరైన నిర్ణయం అని చెప్పగలవేమో కానీ ఆచరణలో చేసి చూపించలేరు. గతంలో చంద్రబాబు చేసిన ఎదురుదాడి ప్రయత్నలే ఇప్పుడు జగన్ చేస్తున్నారు. దీంతో ఎపి అభివృద్ధి కుంటుపడే ప్రమాదం లేకపోలేదు.

# తెలంగాణలో మళ్లీ రాజకీయ సందడి

## ఇంకా ముగియని ఎన్నికల వేడి

## సహకార ఎన్నికలకు రంగం సిద్ధం

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఇక అన్ని ఎన్నికలు ముగిసినట్లే అని భావిస్తున్న తరుణంలో సహకరా ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. మున్సిపల్ ఎన్నికల హడావుడి ముగిసి టిఆర్ఎస్ కారు జోరు కొనసాగుతొంది.ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో మరోసారి సహకార ఎన్నికల సందడి నెలకొననుంది. దీంతో మరోమారు గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల కోలాహలం కనిపించనుంది. రైతులు సభ్యులుగా ఉండే సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. ఒాష్ట్రంలోని సహకార సంఘాలకు 2018 లోనే ఎన్నికలు జరగాల్సి ఉన్నా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ మేరకు సంఘాల పాలకవర్గాల స్థానంలో పర్సన్ ఇన్ చార్జిలను నియమించారు. వారి పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం 2018 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు 4 సార్లు పొడిగించింది.పర్సన్ ఇన్ చార్జిల పాలన పొడిగింపునకు అవకాశం ఇవ్వకుండా ఎన్నిక లకు వెళ్లాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులను ఆదేశించారు. పీఏసీఎస్ లకు నియమించిన పర్సన్ ఇన్ చార్జ్‌ల పదవీ కాలం ముగుస్తున్న మేరకు 3-4 రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించారు.15ను రోజుల్లోగా ఎన్నికల ప్రక్రియ ముగించాలని, కొత్త పాలక వర్గాలను ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు.

రాష్ట్రంలో 584 మండలాలకు గాను 906 సహకార సంఘాలే ఉండేవి. మండలాల సంఖ్య పెరిగాక 81 మండలాల్లో ఒక్క పీఏసీఎస్ లేకుండా పోయింది. 272 మండలాల్లో ఒక్కో పీఏసీఎస్ మాత్రమే మిగిలింది. మిగిలిన మండలాల పరిధిలోకి 2 నుంచి 3 పీఏపీఎస్ లు వచ్చాయి. రాష్ట్రంలో మండలాల పునఃవ్యవస్థీకరణ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన మండలా లతో పాటు ప్రతి మండలం యూనిట్ గా 2 పీఏపీఎస్ లు ఖచ్చితంగా ఉండాలని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ మేరకు 81 మండలాల్లో 2 చొప్పున 162 పీఏపీఎస్ లు కొత్తవి రాగా 272 మండలాల్లో ఒక్కో పీఏపీఎస్ ను అదనంగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కొత్తవి 434 రాగా పాతవి 906 కూడా కలుపుకుంటే మొత్తం 1340 పీఏపీఎస్ లకు తాజాగా ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల ప్రక్రియ ఈ సారి అయినా వాయిదా లేకుండా సజావుగా సాగుతుందో లేదో వేచి చూడాలి. మొత్తంగా మరోమారు గ్రామీణ ప్రాంతాల్లో సహకార ఎన్నికలతో మళ్లీ వేడి రాజుకోనుంది.

# మండలి రద్దు ఇప్పటికిప్పుడు సాధ్యమేనా?

## పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో సర్వత్రా చర్చ

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): ఎపీలో మండలి రద్దు బిల్లుపై కేంద్రం తీసుకునేది రాజకీయ నిర్ణయమే అవుతుందని భావిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ఇప్పటికిప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటారా అన్న సందేహం కలుగుతోంది. మూడు రాజధానుల ఏర్పాటుకూ, మండలి రద్దు నిర్ణయానికి అవినాభావ సంబంధం ఉన్నందువల్ల అంత సులువుగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవచ్చునని అధికారవర్గాలు భావిస్తున్నాయి. ఢిల్లీ ఎన్నికల తర్వాత పార్టీ నూతన అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేతల కోర్ కమిటీ సమావేశమ వుతు ందని... అందులో ఈ రెండింటిపై ఒక నిర్ణయం తీసుకుంటారని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. అయితే... మండలి తోపాటు రాజధాని విషయంపై సొంత పార్టీ ఎంపీ జీవీఎల్ తరచూ చేస్తున్న వ్యాఖ్యలపై కూడా తీవ్ర చర్చ జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ నేతలతో చర్చించకుండా జీవీఎల్ రాష్ట్ర విషయాలపై వ్యాఖ్యానించ కుండా కట్టడి చేస్తామని ఆయన తెలిపారు. సంస్థాగత ఎన్నికలు, ఢిల్లీ ఎన్నికల రీత్యా మండలి రద్దుపై తక్షణ నిర్ణయం ఉండబోదని బీజేపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. శాసన మండలి రద్దుపై అసెంబ్లీ తీర్మానం చేసింది. దీనిని కేంద్రానికి పంపించింది. ఇక... బంతి ఢిల్లీ కోర్టులోనే ఉంది. ఇప్పుడు మోదీ సర్కారు ఏ నిర్ణయం తీసుకుంటు ందన్న ఉత్కంఠ నెలకొంది. సామాన్యుల నుంచి రాజకీయ నాయకుల వరకు అం దరిలోనూ ఇదే ప్రశ్న! శుక్రవారం నుంచి మొదలయ్యే పార్లమెంటు సమావేశాల్లో ఈ విషయం తేలిపోతుందా? కేంద్రం ముం దున్న ప్రాధాన్యాలు, బ్జడెట్ సమావేశాల షెడ్యూలును పరిశీలిస్తే... ఇప్పటికిప్పుడు ఏపీ శాసన మండలి రద్దుపై కేంద్రం దృష్టి సారించే అవకాశం ఉందా అన్న సందేహం కలుగుతోంది. ఈ నేపథ్యంలో బ్జడెట్ సమావేశాల్లో మండలి రద్దు బిల్లును ఆమోదించడం ఇప్పటికపి÷-పుడు సాధ్యమా అన్న చర్చ వస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ లో బీజేపీ సర్కారు, కాంగ్రెస్ అధికారంలో ఉండగా అసోం ప్రభుత్వం తమ రాష్ట్రాల్లో మండలిని ఏర్పాటు చేయాలని కోరినప్పుడు కేంద్రం వాటిని పార్లమెంటరీ స్థాయూ సంఘానికి నివేదించింది. మండలి రద్దు లేదా ఏర్పాటు రాష్ట్రాల్లో( కొత్తగా వచ్చే ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండరాదని... దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని స్థాయి సంఘం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మండలిని రద్దు చేయాలా లేదా అని నిర్ణయం తీసుకునే ముందు కేంద్రం జాతీయ స్థాయిలో ఒక వైఖరిని ఏర్పర్చుకునే అవకాశాలున్నాయని బీజేపీ వర్గాలు అంటున్నాయి. మరోవైపు... ఏపీ మండలి రద్దు బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించినా రాజ్యసభలో చుక్కెదురవుతుందని, కాంగ్రెస్‌తో సహ బీజేపీని వ్యతిరేకించే అనేక పార్టీలు, తమ రాష్ట్రాల్లోమండలి కావాలనుకుంటున్నవారు ఈ బిల్లుకు అంగీకరించే అవకాశాలు తక్కువని చెబుతున్నారు. బీజేపీ తనకు అత్యంత కీలకమనిభావించిన బిల్లులకే ప్రాధాన్యమిచ్చి బల సమీకరణ చేస్తుందని, మండలి బిల్లును అంత హడావిడిగా ఆమోదించాల్సిన అవసరం లేదని ఆ పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



## ఆదిలాబాద్‌ను అభివృద్ధిలో నిలుపుతా: చైర్మన్

ఆదిలాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): పట్టణాన్ని అభివృద్ధిలో ఆదిలాబాద్‌ను ఆదర్శంగా నిలుపుతానని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. తనను గెలిపించిన ప్రజలకుఅందుబాటులో ఉండి అఓరక్రమంలో ఉన్న ఆదిలాబాద్ పట్టణాన్ని ముందు నిలుపుతానని అన్నారు. పలువురు నాయకులు చైర్మన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా 49 వార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. పట్టణ ప్రజలకు రాబోవు రోజులన్నీ మంచి రోజులేనన్నారు. శాఖల వారీగా అధికారులను ప్రజలకు అందుబాటులో ఉంచి మెరుగైన సేవలు అందేలా చేస్తామన్నారు. పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తామన్నారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. తండ్రి బాటలో నడుస్తూ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## బోధనేతర విధులకు టీచర్లను దూరంగా ఉంచాలి

నిర్మల్,జనవరి30(ఆర్ఎన్ఎ): ఉపాధ్యాయులకు బోధనేతర విధులు అప్పగించవద్దని పీఆర్‌టీయూ కోరింది. దీంతో విద్యార్థులపై శ్రద్ద తగ్గడంతో పాటు సకాలంలో సిలబస్ పూర్తి కాదని అన్నారు. అలాగే ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. స్కూళ్లలో తగినంతగా టీచర్లు లేకున్నా తమ విద్యుక్త ధర్మంగా విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు సిలబస్‌ను పూర్తి చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా వారిని ఉత్తీర్ణతలో ముందుంచుంచుతున్నామని అన్నారు. అయితే టీచర్లు ఏదో సుఖాలు అనుభవిస్తున్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.సెలవులు మినహాయించి ఉపాధ్యాయులందరూ 220 పనిదినాలు పనిచేస్తారని చెప్పారు. సెలవులు వాడుకోవడం ఉపాధ్యాయుల హక్కు అని తెలిపారు.

## ఉద్యాన పంటలపై దృష్టి పెట్టాలి

వరంగల్,జనవరి30(ఆర్ఎన్ఎ): ఉద్యాన పంటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని, అందుకే రైతులందరూ ఆయా పంటల వైపు దృష్టిసారించాలని ఉద్యానశాఖ పీడీ అన్నారు. ఉద్యాన పంటల ద్వారా రైతులు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉండదని, కచ్చితంగా రైతులకు ఆదాయం వస్తుందన్నారు. అధికారులే రైతు భూమిని పరిశీలించి, పరీక్షలు చేసి, అందులో ఏ పంటలను సాగు చేయాలో, ఎంత ఖర్చు వస్తుందో ముందే అవగాహన కల్పిస్తారని, కాకపోతే రైతులు అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అనేక రకాలుగా సబ్సిడీలను అందిస్తుందన్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపాలని, వివరాల కోసం స్థానిక ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంతదిగుబడి వస్తుందని రైతులను అడిగి తెలుసుకున్నారు. వరి, మిర్చి పంటలను నమ్ముకుని, వాటిని సాగు చేస్తూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రసాయనిక ఎరువుల రహిత పంటను పండించడం ద్వారా ఊహించిన దానికంటే అద్భుతమైన ఫలితం వచ్చిందని, తద్వారా రైతు మరింతగా లాభం పొందే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పంటలను రైతులు సాగు చేసుకుని ఆదాయాన్ని గడించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఉద్యాన పంటల సాగుకు ఎకరాలు అవసరం లేదని, కనీసం 20 కుంటల వ్యవసాయ భూమి, నీటి వసతి ఉంటే చాలన్నారు.

## వివిధ రూట్లనుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు

వరంగల్,జనవరి30(ఆర్ఎన్ఎ): ఆసియాలోనే అతి పెద్దదైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నది. వీటిని ఉపయోగించుకోవాలని సూచించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరకు తసీఉకుని పోయి తీసుకుని వచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడంఇచారు. 50 కేంద్రాల నుంచి 4200కుపైగా ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు పేర్కొన్నారు. ఈ నాలుగు రోజుల్లో భక్తుల రద్దీ దృష్ట్యా మరిన్ని బస్సులు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ఈ సారి జాతరకు మరో 500 బస్సులను పెంచింది. ఈ సారి సుమారు 10 లక్షల నుంచి 12 లక్షల మంది భక్తులు ఆర్టీసీలో ప్రయాణించే అవకాశం ఉంటుందని అంచనా. ప్రధానంగా వరంగల్, హన్మకొండ, కాజీపేట, కరీంనగర్, హైదరాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, నల్లగొండ, మంచిర్యాల, గోదావరిఖని, పెద్దపల్లి తదితర 50 కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సులను నడుపనున్నారు. జాతరకు 12 వేల మంది ఆర్టీసీ సిబ్బందిని మేడారం స్పెషల్ ఆపరేషన్స్ విధుల్లో నియమించారు. జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా బస్సులు ఏర్పాట్లు చేయడంతో పాటు, మేడారం వద్ద ఆర్టీసీ తాత్కాలిక బస్ టర్మినల్ ఏర్పాటుచేసింది. జాతర ప్రారంభమవుతున్నందున బస్సుల ఆపరేషన్స్, ప్రయాణికులకు ఏర్పాట్లు, మేడారంలో బస్ టర్మినల్, భక్తుల డిమాండ్ మేరకు ఆయా రూట్లలో బస్సుల నిర్వహణపై ఆర్ఎంలు, డిపో మేనేజర్లు,అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.

## బంగారు తెలంగాణకు మోకాలడ్డుతున్న కాంగ్రెస్

కరీంనగర్,జనవరి30(నేటినిజం ప్రతినిధి): సాధించుకున్న స్వరాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు అన్నారు.

14ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే తెలంగాణ అని అన్నారు. బంగారు తెలంగాణ లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాలు సాకారం అవుతున్నాయని, వీటిని చూసి తట్టుకోలేని కాంగ్రెస్ వారు విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిజానికి బంగారు తెలంగాణకు మోకాలడ్డుతున్నది కాంగ్రెస్ వారేనని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 42 రోజుల సకల జనుల సమ్మెలో ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు పాటు ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థలో పనిచేస్తున్న అందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకారమే సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ వారు కోర్టుకెక్కిన విషయం మరువారదన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ విధానంతో అర్హులైన వారందరినీ త్వరలోనే పర్మినెంట్ చేస్తామన్నారు. గిరిజనులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు చూస్తే గతంలో ఎప్పుడయినా ఇలా చేశారా అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించుకోవాలన్నారు.

## ఢిల్లీ ప్రజల కోసం కష్టపడుతున్నా: కేజ్రీవాల్

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): బీజేపీ తనను టెర్రరిస్ట్ అనడం చాలా బాధాకరమని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ ప్రజల సంక్షేమం కోసం తాను రాత్రి, పగలు కష్టపడి పనిచేస్తున్నానని కేజ్రీవాల్ చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఢిల్లీ ప్రజల కోసం అన్ని వదిలిపెటడ్డం జరిగింది. ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పు రావడం కోసం నేను చాలా కష్టాలు ఎదుర్కొన్నాను. ఈ నేపథ్యంలో తనను బీజేపీ ఎంపీ పర్వేశ్ వర్మ టెర్రరిస్ట్నంటూ పేర్కొనడం బాధాకరమైన విషయమని కేజ్రీవాల్ మండిపడ్డారు.

# అబార్షన్ గడువు పొడిగింపు

### కేంద్ర కేబినేట్ నిర్ణయం

### పార్లమెంట్ సమావేశాల్లో పెడతామన్న జవదేకర్

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): అబార్షన్ గడువును పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 20 వారాలుగా ఉన్న గరిష్ఠ పరిమితిని 24 వారాలకు పెంచేందుకు నిర్ణయించారు. దీనికి సంబంధించి 1971 నాటి చట్టానికి సవరణ చేస్తూ గర్భవిచ్ఛిత్తి (సవరణ) బిల్లు 2020ను త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టనున్నారు. కేబినెట్ ఆమోదం అనంతరం కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్ మీడియాతో మాట్లాడుతూ.. గర్భాన్ని సులువుగా తొలగించడంతో పాటు మహిళలకు పునరుత్పత్తి హక్కులను కల్పించేందుకు ఈ బిల్లు తోడ్పడుతుందని చెప్పారు. ముఖ్యంగా అత్యాచార బాధితులు, మైనర్లు తమకు గర్భిణులు కాదో లేదో తెలుసుకునేలోపు ఆ గడువు పూర్తవుతోందని, 24 వారాలా గడువు వారికి ఉపయోగపడుతుందని అన్నారు. దీన్నో ప్రగతిశీల సంస్కరణగా జావడేకర్ అభివర్ణించారు. ఈ బిల్లును తీసుకొచ్చేందుకు పలువురితో చర్చించామని, దీనివల్ల మాతా మరణాలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు..అబార్షన్ లిమిట్ పొడిగింపును ప్రగతిశీల సంస్కరణగా అభివర్ణించారు. ఇది మహిళలకు వారి శరీరాలపై పునరుత్పత్తి హక్కులను ఇస్తుందని ఆయన అన్నారు. పిండం ప్రాణాన్ని కాపాడటంలో పునరుత్పత్తి స్వయంప్రతిపత్తి హక్కు రాష్ట్రాల ఆసక్తిని అధిగమించలేదని, 20 వారాల పరిమితిని గుడ్డిగా పొడిగించలేమని కేంద్రం సుప్రీంకోర్టుకు చెప్పిన నాలుగు నెలల తరువాత ఈ వార్త వచ్చింది. ఈ నిర్ణయం రక్షిత తొలగింపు భరోసా ఇస్తుందని,మహిళలకు తమ శరీరాలపై పునరుత్పత్తి హక్కులు కల్పిస్తుందని జావడేకర్ తెలిపారు. ఇది చాలా ముఖ్యమని,ఎందుకంటే చాలా మొదటి ఐదు నెలల్లో చాలామంది మహిళలు తాము గర్భం దాల్చామని తెలుసోలేక ఆ తర్వాత అబార్షన్ కోసం కోర్టు మెట్లు ఎక్కాల్సివచ్చిన కేసులు చాలా ఉన్నాయని,ఓ వర్గం మహిళలు,డాక్టర్ల నుంచి అబార్షన్ లిమిట్ ను పొడిగించాలన్న డిమాండ్ ఉందని జావడేకర్ తెలిపారు. రాజ్యాంగ ప్రామాణికతను సవాల్ చేస్తూ,లిమిట్ ను 26వారాలకు పొడించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై కేంద్రం స్పందిస్తూ...రాష్ట్రం పౌరుల సంరక్షకుడిగా,గర్భంలో ఉన్న పిండం సాధ్యమయ్యే దశకు చేరుకున్న తర్వాత ఆ ప్రాణాన్ని కాపాడటానికి నైతికంగా విధి కలిగి ఉందని తెలిపింది. పుట్టని శిశువు తన తండ్రి,లేదా తల్లి తలపెట్టే హానినుంచి తనను తాను కాపాడుకోలేదని తెలిపింది. చాలా కేసుల్లో వదే వదే... ప్రెగ్నెన్సీని తొలిగించుకోవాలనుకున్న మహిళల కన్నా...మానసిక వేదన,గాయాలతో గర్భం దాల్చాలనుకున్న మహిళల్లో 20వ వారం తర్వాత తీవ్రమైన అసాధారణతలు గుర్తించబడినట్లు అధ్యయనాలు చెప్పాయని కూడా ప్రభుత్వం తెలిపింది. ఈ అంశంపై అధ్యయనం చేయడానికి కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన ఓ మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ ఉపసంఘం ఇచ్చిన సిఫారసులపై కూలంకషంగా చర్చించామని, చట్టంలో సవరణలు చేయడానికి, అందులో కొత్తగా తీసుకుని రావాల్సిన మార్పులు, చేర్పులపై మంత్రుల నుంచి అభిప్రాయాలను సేకరించామని చెప్పారు. ఆ తరువాతే.. ప్రెగ్నెన్సీ చట్టంలో సవరణల ప్రతిపాదనలను ఆమోదించామని చెప్పారు.

# వాక్చాతుర్యం ఆపి అచ్చే దిన్ సంగతి చెప్పండి

### -ప్రధాని మోడీని ప్రశ్నించిన చిదంబరం

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): మరో పదిరోజుల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుని నిక్షిప్తం చేయనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీపై స్వరం పెంచింది. 'మంచి రోజులు' తెస్తామన్న ప్రభుత్వ హామీ ఏమైందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పి.చిదంబరం ప్రశ్నించారు. అలాగే దేశ ఆర్థిక పరిస్థితి, పన్నుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గడం, వెనకబడిన వర్గాలకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రచారంలో వాక్చాతుర్యం ప్రదర్శించడం ఆపి ఆరేళ్ల నుంచి మంచి రోజులు (అచ్చే దిన్) ఎందుకు రాలేదో వివరించాలని సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన బుధవారం ట్వీట్ చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం 2 శాతం నుంచి 7.35 శాతానికి పెరగడం.. 2019-20 బ్జడెట్ అంచనాల కంటే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గనుండడం.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మహిళా-శిశు వర్గాలకు నిధుల కేటాయింపుల్లో కోత వంటి విషయాల్ని ప్రధాని మోదీ ఆయన మంత్రివర్గం ప్రజలకు వివరించాలని చిదంబరం ట్వీట్ చేశారు.

# అంతా పద్ధతి ప్రకారమే ఎక్స్ అఫీషియో

### -ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): ఎక్స్ అఫీషియో సభ్యులపై కాంగ్రెస్ పార్టీ అసత్యాలను ప్రచారం చేస్తుందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి అన్నారు. ఎక్స్ అఫీషియోలో ఎవరు కూడా చట్టాన్ని ఉల్లంఘించలేదన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీ కేకే, కేవీపీ పరస్పర అవగాహనతో ప్రాతినిధ్య రాష్ట్రాలను మార్చుకున్నారన్నారు. దీనిపై రాజ్యసభ అధికారికంగా బులెటిన్ కూడా విడుదల చేసిందన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఇంకా బుద్ధి పెరగలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఆలోచన విధానం ఏ మాత్రం మారలేదన్నారు. బీజేపీ మమ్మల్ని విమర్శించే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. హుజూర్‌నగర్ సీటు కోల్పోయినా ఉత్తమ్ బుద్ధి మార్చుకోలేదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్.. ఎన్నికల కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి కేవీపీని ఎక్స్ అఫిషియో సభ్యుడిగా చేర్పించారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల చట్టాలను చదవరని, వారికి చట్టాలపై ఏమాత్రం అవగాహన లేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల ఆకారాలు పెరిగాయి కానీ, బుద్ధి మాత్రం పెరగలేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కుట్రదారు కేవీపీని తెలంగాణ పీసీసీ చీఫ్‌ని చేయండంటూ తెలంగాణ కాంగ్రెస్ నేతలపై పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఉత్తమ్ వీధి బాగోతాలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. పీసీసీ చీఫ్ పదవి నుంచి ఉత్తమ్ తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గాలివాటంతో బీజేపీ 4 ఎంపీ సీట్లు గెలిచిందని విమర్శించారు. లక్ష్మణ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా డిపాజిట్ కోల్పోయారన్నారు. మమ్మల్ని ఎంత తిట్టినా లక్ష్మణ్ పదవి పోవడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ట్రాప్‌లో తాము పడబోమని పేర్కొన్నారు.

# అసమాన ప్రతిభాశాలి రచయిత రామజోగయ్య శాస్త్రి

### సినీ సాహిత్యంతో సమాజాన్ని మంత్రముగ్ధుల్ని చేసారు

### వేటూరి పురస్కారం అందచేసిన డా.కెవి రమణ

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): సినిమా సాహిత్యంలో పాటలతో పాటు తెలుగు సమాజాన్ని మంత్రముగ్ధుల్ని చేసే అసమాన ప్రతిభాశాలి రచయిత రామజోగయ్య శాస్త్రి అని ప్రభుత్వ సలహాదారు డా. కెవి రమణాచారి అన్నారు. ఆధ్యాత్మికం, దేశభక్తి, శృంగారం, ప్రేమ ఏ అంశం పై అయినా సరే అదే ఒరవడితో ప్రభావవంతంగా రచన చేస్తున్న వ్యక్తి రామజోగయ్యశాస్త్రి అన్నారు. దివంగత సినీగేయ రచయిత వేటూరి సుందరామమూర్తి 85వ జయంతి సందర్భంగా ఆయన పేరిట ప్రకటించిన పురస్కారాన్ని మరో రచయిత రామజోగయ్య శాస్త్రికి ప్రదానం చేశారు. ఆకృతి కళా సంస్థ ఆధ్వర్యంలో డా. కెవి రమణాచారి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా కెవి రమణాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ వేటూరి స్మారక పురస్కారానికి రామజోగయ్యశాస్త్రి సంపూర్ణంగా అర్హుడని అన్నారు. నాలుగు దశాబ్దాలు సినీ వినీలాకాశాన్ని ఏలిన వేటూరి తెలుగు వాడిగా మనం గర్వించాలని అన్నారు. జోగయ్య శాస్త్రి అదే ఒరవడితో సినిమా సాహిత్యాన్ని అందించి అనతి కాలంలోనే మంచి గుర్తింపు పొందాని అన్నారు. విశిష్ట అతిథి బిసి కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ వేటూరి తన సాహిత్యంతో ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించారని అన్నారు. శాస్త్రి తన పాటల్లో వాడే ఆయా ప్రాంతాల మాండలికాల కూర్పు సహజత్వం ఉట్టిపడేలా ఉంటాయన్నారు. అవార్డు గ్రహీత రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ వేటూరి పురస్కారం తనలో నూతనోత్తేజం నింపిందన్నారు. పాటను వ్యాపార కోణంలో కాకుండా తన్మయత్వం పొందుతూ, తదాత్మ్యం చెందుతూ రాస్తానని అన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలతోనే సాహిత్యం సృష్టించ గలుగుతున్నానని అన్నారు.

# షా ప్రచారాన్ని నిషేధించాలి: ఆప్

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలపై నకిలీ వీడియోలను ట్వీట్ చేసిన హోంమంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచారాన్ని 48 గంటలపాటు నిషేధించాలని ఆప్ డిమాండ్ చేస్తోంది. బీజేపీ సోషల్‌మీడియాలో ఢిల్లీ ప్రభుత్వ స్కూళ్లపై నకిలీ వీడియోలు పోస్ట్ చేస్తూ ఢిల్లీ వాసుల పరువుకు భంగం కలిగిస్తుందని ఆప్ నేతలు సంజయ్ సింగ్, పంకజ్ గుప్తా ఈసీకి ఫిర్యాదు చేశారు. బీజేపీ ఎంపీలు గౌతమ్ గంభీర్, పర్వేశ్ వర్మ, హన్స్‌రాజ్ హన్స్ ఢిల్లీ స్కూళ్లకు సంబంధించి కల్పిత ఫొటోలు, వీడియోలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని, ముగ్గురు ఎంపీలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై హోంమంత్రి అమిత్ షా షేర్ చేసిన వీడియోలు వాస్తవం కాదని ఇప్పటికే ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

# నిరంతర విద్యుత్ సరఫరా కేసీఆర్ తొలి విజయం

### అభివృద్ధి,సంక్షేమాల వల్లే ప్రజల్లో భరోసా

### కాంగ్రెస్ అనవసర విమర్శలతో ప్రజల్లో విసుగు

### మండలి చీఫ్‌విప్ వెంకటేశ్వర్లు

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): ప్రత్యర్థుల అంచనాలకు, ఊహలకు అందని విధంగా అనూహ్య నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణలో తనకు తిరుగులేదని కేసీఆర్ రుజువు చేసుకున్నారని మండలి చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు అన్నారు. ఓ వైపు అభివృద్ధి మరోవైపు రాజకీయ నిర్ణయాలతో ఆయన తిరుగులేని నేతగా నిరూపించుకుంటున్నారని అన్నారు. అందుకే ప్రత్యర్థుల ఊహలకు సైతం అందనంత దూరంలో ఉంటున్నారు. దీంతో విపక్షాలు ఏకమైనా కెసిఆర్‌ను ఓడించడం అసాధ్యమన్న భావన సర్వత్రా నెలకొంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడ్డ తరవాత రాష్ట్రం కేసీఆర్ చేతుల్లో కాకుండా మరొకరి చేతుల్లోకి వెళ్లి ఉంటే ఇది సాధ్యమయ్యేది కాదన్నారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కెసిఆర్ నాయకత్వం పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించారని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ఓ అద్భుతం. దేశంలో ఎక్కడా లేనిది తెలంగాణలో మాత్రమే వ్యవసాయానికి 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడం సాధ్యమవుతుందని నిరూపించారు. నాలుగైదు ఏళ్ల క్రితం దేశంలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉండేది. ఒక్క యూనిట్ విద్యుత్‌ను పన్నెండు రూపాయలకు పైగా పెట్టి కొనుగోలు చేసిన రోజులు ఉన్నాయి. డబ్బు పెట్టినా అవసరమైనంత విద్యుత్ దొరికేది కాదు. కానీ ఇప్పుడు ఉత్పత్తి పెరిగి కావలసినంత విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. కొనుగోలు చేసేవారు లేక ప్రైవేటు థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఉత్పత్తిని నిలిపివేశాయి. దీంతో పోటీ పెరిగి విద్యుత్ ధరలు తగ్గిపోయాయి. ఇప్పుడు విద్యుత్ ధర యూనిట్‌కు గరిష్ఠంగా అయిదున్నర రూపాయలే పలుకుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేసినా పెద్దగా ప్రభావం పడదని అంచనా వేసారు. వ్యవసాయానికి ఎనిమిది గంటలపాటు విద్యుత్తు సరఫరా చేసినా, 24 గంటల పాటు సరఫరా చేసినా వినియోగించే విద్యుత్‌లో తేడా ఏమీ ఉండదని గుర్తించారు. కాకపోతే పంపిణీ వ్యవస్థను మెరుగు పర్చుకోవడం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ విజయం సాధించారని బోడకుంటి అన్నారు. వినియోగం పెరిగినా గ్రిడ్ సరఫరా దెబ్బతినకుండా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయించారు. ఇకపోతే గతంతో పోల్చితే విద్యుత్ ధరలు తగ్గినందున ఎంత విద్యుత్ కొనుగోలు చేసినా పెద్దగా భారం ఉండటం లేదు. గతంలో ఇంత విద్యుత్ కొనుగోలు చేయాలంటే తడిసి మోపెడయ్యేది. ఈ పరిణామాలన్నింటినీ గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సత్వర నిర్ణయం తీసుకున్నారు. అందుకే నిరంతర విద్యుత సరఫరా నిర్ణయాన్ని అందరూ పొగుడుతున్నారు. ఇటీవల జనసేన అధినేత నటుడు పవన్ కళ్యాణ్ కూడా ఇదో అద్భుత ప్రయోగమని కీర్తించారు. కానీ కాంగ్రెస్ వారు దీనిని విమర్శిస్తూ చేస్తున్న ప్రకటనలతో ప్రజల్లో అభాసుపాలయ్యారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రజామోదం పొందడంలో కరెంట్ సరఫరాదే ప్రధాన నిర్ణయంగా చెప్పుకోవాలన్నారు. ఇక కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్ప అంతా పొగిడి అద్భుతమని కీర్తిస్తున్నవారేనని అన్నారు. ఃరాజకీయ పరమైన వ్యూహాలతోనే కాకుండా పాలనాపరంగా కూడా అవసరమైనప్పుడు కఠిన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తాను ఏమిటన్నది కేసీఆర్ నిరూపించుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వం గురించి ఇతరరాష్ట్రాల్లోనే మంచి పేరు రావడానికి అమలు చేస్తున్న పథకాలే కారణంగా చెప్పుకోవాలన్నారు. ఎన్నికలు ముగిసినందున అభివృద్దిపై దృష్టి ఉంటుందని అన్నారు.

# గాడ్సే, మోదీ ఒక్కటే : రాహుల్ గాంధీ




తిరువనంతపురం, జనవరి 30 : పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఇవాళ తన సొంత నియోజకవర్గమైన వయనాడ్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పాదయాత్ర ముగిసిన అనంతరం కల్పెట్టలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. నాథూరామ్ గాడ్సే, ప్రధాని మోదీ ఇద్దరూ ఒకే భావజాలాన్ని నమ్ముతారని రాహుల్ పేర్కొన్నారు. గాడ్సే భావజాలాన్ని నమ్ముతానని చెప్పడానికి మోదీకి ధైర్యం లేదు.. అంతే తప్ప వేరే తేడా ఏం లేదన్నారు రాహుల్. గాడ్సే తనకు తాను నమ్మలేదు.. కాబట్టే గాంధీని చంపేశాడు. గాడ్సే ఎవర్ని ప్రేమగా చూసుకోలేదు. ఎవర్ని పట్టించుకోలేదు.. నమ్మలేదు. మోదీ కూడా ఈ విషయంలో గాడ్సేతో సమానం. ఎందుకంటే.. మోదీ తనకు తానే ప్రేమించుకుంటాడు.. తనకు తానే నమ్ముకుంటాడు అని రాహుల్ తెలిపారు.భారతీయులందరూ తాము భారతీయులం అని నిరూపించుకోవాల్సిన రోజులు వచ్చాయి. తాను భారతీయుడిని అని నిర్ణయించేందుకు మోదీ ఎవరు? అని రాహుల్ ప్రశ్నించారు. భారతీయుడా? కాదా? అని నిర్ణయించేందుకు మోదీకి ఎవరు లైసెన్స్ ఇచ్చారు? తాను భారతీయుడినని తనకు తెలుసు. భారతీయుడినని నిరూపించుకోవాల్సిన అవసరం తనకు లేదన్నారు రాహుల్ గాంధీ. ఉద్యోగాలు అడిగినప్పుడల్లా.. మోదీ యువత దృష్టిని మరలుస్తారని రాహుల్ పేర్కొన్నారు. ఎన్నార్సీ, సీఏఏలతో యువత ఉద్యోగాలు కోల్పోతున్నారని కాంగ్రెస్ ఎంపీ మండిపడ్డారు.

# గిరిజన పాఠశాలల్లో ఉత్తీర్ణత పెంచేలా చర్యలు

### 90రోజుల ప్రణాళిక అమలు

### గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ డా. క్రిస్టినా జడ్ చోంగ్తు

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు 2019-20 సంవత్సరంలో 90రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నట్టు గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ డా. క్రిస్టినా జడ్ చోంగ్తు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రణాళిక 2018-19 సంవత్సరం నుంచి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో అమలుచేస్తున్నామని, తద్వారా 10వ తరగతిలో 18.98శాతం ఉత్తీర్ణత పెరిగినట్టు ఆమెతెలిపారు. అందుకే ఈ విద్యాసంవత్సరం డిసెంబరు నుంచి ఫిబ్రవరి వరకు ఆశ్రమ పాఠశాలల్లో 90 రోజుల ప్రణాళిక అమలుచేస్తున్నామని అన్నారు. దగ్గరలో ఉన్నఆశ్రమ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను అందరినీ అన్ని వనరులు ఉన్న ఒక ఆశ్రమ పాఠశాలకు ఈ 90 రోజులు తరలించి రాష్ట్రవ్యాప్తంగా 102 గిరిజన సంక్షేమశాఖ పదో తరగతి ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఒక కేంద్రంలో దాదాపు 100 మంది విద్యార్థులు ఉంటారు. అవసరం ఉన్న చోట పదో తరగతి ప్రత్యేక కోచింగ్ సెంటర్లలో ప్రత్యేక ట్యూటర్‌ను 90 రోజుల పాటు నియమించామని అన్నారు. అవసరం ఉన్న చోట ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై నియమించి, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు .ప్రతిరోజూ రెమిడియల్ తరగతులు, రివిజన్ తరగతులు, రాత్రి, ఉదయం పర్యవేక్షణా పఠనాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజు స్లిప్ టెస్ట్ నిర్వహించి, జవాబు పత్రాలను అదే రోజు మూల్యాంకనం చేసి విద్యార్థులకు చూపిస్తామని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు కేరీర్ గైడెన్స్ ,మోటివేషనల్ తరగతులు, నిపుణులైన వారిచే చెప్పిస్తామన్నారు. కోచింగ్ సెంటర్లలో అన్ని విషయాల డిజిటల్ కంటెంట్‌ను కంప్యూటర్లలో వేశామని తెలిపారు

# దమ్ముంటే మీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

### -మళ్లీ గెలిచి నిరూపించుకోండి: విజయసాయి

అమరావతి,జనవరి30(ఆర్ఎన్ఎ): ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబుపై వైఎస్ఆర్‌సీపీ ఎంపీ విజయ సాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా సెటైర్లు వేశాడు. అమరావతిపై రెఫరెండం పెట్టాలని, వైసీపీ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేసి తిరిగి గెలవాలని చంద్రబాబు సవాల్ చేయడంపై విజయ సాయిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయండి, రాజీనామా చేసి మళ్లీ గెలిస్తే మండలి రద్దును సమర్థిస్తామని రంకెలు వేసే బదులు మీరంతా రాజీనామా చేసి గెలవండి. రిఫరెండంగా భావిస్తాం. నోరు తెరిస్తే దమ్ము, సత్తాల గురించి మాట్లాడటం తప్ప వాటిని ప్రదర్శించే సాహసం మాత్రం చేయడు. ఇంకా 1990ల్లోనే ఉంటే ఎలా బాబూ! అని అన్నారు. చివరకు భగవద్గీత, ఖురాన్, బైబిల్ ను అవమానించే ఉన్మాద స్థితికి చేరాడు చంద్రబాబు. మూడు పవిత్ర గ్రంథాలతో ఈనాడు అనే తన కులపత్రిక సమానమని వ్యాఖ్యానించి రాష్ట్ర ప్రజలను అవమానించాడు. ప్రతి క్షణం మీ ప్రయోజనాలను పరిరక్షించినంత మాత్రాన దానికి ధార్మికతను ఆపాదిస్తే ఎలా బాబూ? అని విజయ సాయిరెడ్డి మండిపడ్డారు.

# ఇంటి నిర్మాణం కోసం వేధింపులు

### చెప్పుతో దాడి చేసిందన్న యజమాని

### పోలీసులకు ఫిర్యాదుతో వెలుగులోకి

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): ఇంటి నిర్మాణ అనుమతి కోసం లంచం అడగటమే కాకుండా ఓ మహిళా అధికారి యజమానిపై చెప్పుతో దాడి చేసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు చెందిన దశరథరామిరెడ్డి గత మూడేళ్లుగా ఇంటి నిర్మాణ అనుమతి కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. కాని వారు అనుమతి ఇవ్వకుండా లంచం అడుగుతూ వేధింపులకు గురి చేస్తున్నారని అతడు ఆరోపిస్తున్నాడు. కోర్టుకు వెళ్లి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. మంగళవారం కంటోన్మెంట్ అధికారులు నిర్మాణ పనులను పరిశీలించేందుకు వచ్చారు. ఈ క్రమంలో దశరథరామిరెడ్డి మరోసారి నిర్మాణ అనుమతులు కోరగా మహిళా అధికారి ఆగ్రహంతో అతడిపై చెప్పులతో దాడికి పాల్పడింది. అతను ఇచ్చిన ఫిర్యాదు తీసుకోకుండా పోలీసులు తిరిగి అతనిపైనే కేసు నమోదు చేశారని బాధితుడు వాపోయాడు. దాడి చేసిన అధికారిణిపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని అతడు డిమాండ్ చేశాడు. ఃసికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ఇంటి నిర్మాణానికి అనుమతి కోరుతూ రామిరెడ్డి దరఖాస్తు చేసుకున్నాడు. అనుమతి ఇచ్చేందుకు సర్వేయర్ సరిత రూ. 8 లక్షలు డిమాండ్ చేస్తున్నట్టు రామిరెడ్డి ఆరోపించాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని రామిరెడ్డి ఆమెపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సరిత ఏకంగా తన ఇంటికి వచ్చి చెప్పుతో దాడి చేసిందని చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియోను మారేడుపల్లి పోలీసులకు అందజేశాడు. అయితే సరితపై పోలీసులు కేసు నమోదు చేయకుండా తనపై అక్రమకేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని రామిరెడ్డి ఆరోపించాడు.




ప్రముఖ సినీగేయరచయిత రామజోగయ్య శాస్త్రికి వేటూరి పురస్కారాన్ని అందచేసిన ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి. చిత్రంలో బిసి కమిషన్ సభ్యుడు వకుళాభరణం తదితరులు ఉన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వ పథకాలు

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): పేదలకు అండగా ప్రభుత్వం నిరంతరంగా కార్యాక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. పేదలకు అండగా షాదీముబారక్, కళ్యాణలక్ష్మిని అందచేస్తున్నామని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించారు. వనపర్తిలో స్థానికంగా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. 155 మంది లబ్దిదారులకు మంత్రి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం వారితో కలిసి మంత్రి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సీఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా వనపర్తి వ్యవసాయ మార్కెట్లో కందుల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తున్నామని అన్నారు. పల్లెప్రగతితో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, అలాగే పట్టణ ప్రగతికి శ్రీకారంచుడతామని అన్నారు. పల్లె ప్రగతిలో చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్, శ్మశానవాటిక, మరుగుదొడ్లు, నర్సరీలు, పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లను బాగు చేశామని అన్నారు. వైకుంఠధామం, ఇంకుడు గుంతలు, డంపింగ్‌యార్డ్, నర్సరీలను ప్రజలే పర్యవేక్షించాలన్నారు.

# తప్పుడు వివరాలతో పెన్షన్ నిలిపివేత

### -సకాలంలో అందక లబ్దిదారుల ఆందోళన

విజయనగరం,జనవరి30 (ఆర్ఎన్ఎ): పింఛన్‌దారుల్లో ఆందోళన మొదలయ్యింది. గతంలో మంజూరైన పింఛనుదారులు ఠంచన్‌గా ప్రతి నెల మొదటి వారంలో మొత్తాన్ని అందుకొనేవారు. అయితే గతంలో మంజూరైన వారితో పాటు నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేయాలని సచివాలయాల సిబ్బందికి ఆదేశాలు అందాయి. ఈమేరకు సచివాలయాల్లో అనర్హుల జాబితాను ప్రకటించారు. ఈ సంఘటనతో పలువురిలో గుబులు నెలకొంది. జాబితాలో అధికంగా తప్పులు దొర్లడంతో లబ్దిదారులు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఆధార్ కార్డులో ఉండే వయస్సుకు, బీమా కార్డులకు వయస్సు తేడాతో పాటు భూములు అధికంగా, విద్యుత్ బిల్లులు, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నట్లు, తదితర పలు వివరాలు ప్రత్యక్షమ వుతున్నాయి. అలాగే నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయంటూ పలువురి పేరున అభ్యంతరాలు ఉంటున్నాయి. ఈ వివరాలను చూసి పలువురు అవాక్కవుతున్నారు. ఆదాయం పన్ను చెల్లించక పోయినా నమోదు కావడంతో ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. తక్కువ వయస్సు ఉన్న వారికి ఎక్కువగా ఉన్నట్లు, ఎక్కువ ఉన్న వారికి తక్కువ గా నమోదు కావడంతో ఆందోళన చెందుతున్నారు. పలుగ్రామాల నుంచి ఈ సమస్య ఉందని, దీనికి సంబంధించి తగిన ఆధారాలు ఉన్నట్లయితే అందించాలన్నారు. అర్హతల మేరకు పింఛను మంజూరు అవుతుందని చెప్పారు.

# ప్రభుత్వ శాఖల్లో పోస్టులు ఖాళీ

### భర్తీకి వెనకాడుతున్న ఉన్నతాధికారులు

అనంతపురం,జనవరి30(ఆర్ఎన్ఎ): జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటికి ఇన్‌చార్జ్‌లే దిక్కవుతున్నారు. దీంతో కొన్ని సమస్యలు పెండింగ్‌లో ఉండటంతో పాటు వివాదాస్పద అంశాలు పరిష్కారం కావడం లేదు. ఉగాది నాటికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయంలో రెవెన్యూ అధికారుల పాత్ర కీలకం. అనంతపురం నగరంతో పాటు రూరల్ ప రిధిలోని 26పంచాయతీలతో సంబంధమున్న తహసీల్దార్ కార్యాలయంలో ఆ సీటు భర్తీ చేయలేదు. దీంతో రాప్తాడు తహసీల్దారే మూడు నెలలుగా ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు. ఇక 3.5లక్షల జనాభాతో కూడిన నగరపాలక సంస్థకూ ఇన్‌చార్జే దిక్కయ్యారు. ఇలా ఉన్నతాధికారులు లేక ఇన్‌చార్జ్‌ల పాలన సాగుతుండ టంతో అస్తవ్యస్తంగా త యారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. త్వరలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం రిజర్వేషన్ల సమస్య ఉన్నా ఎప్పుడు ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందో తెలియని పరిస్థితి. కానీ జిల్లా పంచాయతీ అధికారి పోస్టులో ఇన్ చార్జ్ అధికారి ఉంటున్నారు. ఇదివరకు పనిచేసిన రామనాథరెడ్డి బదిలీ కాగా ఆయన స్థానంలో ఎవరినీ నియ మించలేదు.

ఃకార్పొరేషన్‌లో పారిశుధ్యం మొదలుకొని తాగునీటి వరకు అనేక సమస్యలున్నాయి. కమిషనర్ ప్రశాంతి రెండున్నర నెలలుగా దీర్ఘకాలిక సెలవులోకి వెళ్లడంతో ఆర్‌డీ అలీమ్‌బాషా ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు. లక్షలాది మంది ప్రజలున్న ఈ నగరపాలక సంస్థకు త్వరలో ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెగ్యులర్ అధికారులను నియమించేలా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# అమరజవాన్ కుటుంబానికి అవమానం

### -చిన్నారికి అడ్మిషన్ ఇవ్వని స్కూలు యాజమాన్యం

ఔరంగాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): అమరజవాను కూతురును స్కూల్ లో చేర్పించడానికి వెళ్తే..ఆమె దరఖాస్తును తిరస్కరించారు. ఈ ఘటన మహారాష్ట్రలోని నాందేడ్ లో వెలుగుచూసింది. శీతల్ కదమ్ తన కూతురు తేజస్వినిని స్కూల్ ఒకటో తరగతిలో చేర్పించడం కోసం తిరుగుతున్నా..యాజమాన్యం మాత్రం అనుమతివ్వడం లేదు. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారి ప్రశాంత్ డిగ్రాస్కర్‌కు శీతల్ కదమ్ ఫిర్యాదు చేశారు. ఈ విషయమై శీతల్ కదమ్ మాట్లాడుతూ..నేను గత 15 రోజుల నుంచి నా కూతురు అడ్మిషన్ కోసం స్కూల్‌కు తిరుగుతూనే ఉన్నా సైనిక సంక్షేమ కార్యాలయం నుంచి లేఖ కూడా తీసుకువచ్చా. నా కూతురుకు ఫీజు కట్టేందుకు సిద్ధంగా ఉన్నా. కానీ స్కూల్ యాజమాన్యం మాత్రం అడ్మిషన్ తీసుకునేందుకు నో చెప్తున్నారు. స్కూల్‌కు వెళ్లినపుడు సిబ్బంది నన్ను అవమానించారని శీతల్ కదమ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. మేం జారీ చేసిన లేఖను తిరస్కరించినట్లు నిర్ధారించబడితే ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేసేందుకు సిఫారసు చేస్తామని సైనిక సంక్షేమ కార్యాలయ అధికారి ఒకరు తెలిపారు. శీతల్ కదమ్ భర్త 2016 నవంబర్‌లో జమ్మూ జిల్లా నగ్రోటా సెక్టార్‌లో జరిగిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయాడు.

# సాంకేతికతతో పెరిగిన అవగాహన

### నేరాల అదుపునకు తక్షణ చర్యలు

### ప్రజల్లో చైతన్యంతో సమస్యలకు చెక్

కడప,జనవరి30(ఆర్ఎన్ఎ): సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో జిల్లా పోలీసులు సాంకేతికతను బాగా ఉపయోగించుకుంటున్నారు. జిల్లా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నేరాలను అదుపు చేయడంలో తమ ప్రత్యేకత చాటుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా డయల్ 100కు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారు. 24 గంటలూ సిబ్బంది అందుబాటులో ఉంటూ... కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా సంబంధిత బ్లూకోట్స్ సిబ్బందికి సమాచారం అందిస్తారు. నిమిషాల్లోనే వారు సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య తెలుసుకుని పరిష్కరిస్తారు. సమస్య తీవ్రతను బట్టి కేసులు నమోదు చేస్తారు. కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల, మైదుకూరు, రాయచోటి ప్రాంతాల్లో బ్లూకోల్ట్స్, రక్షక్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు దీంతో .పోలీసు డయల్ 100కు విశేష స్పందన లభిస్తోంది. ఫిర్యాదు చేయగానే పోలీసులు స్పందిస్తున్నారన్న నమ్మకంతో బాధితులు డయల్ 100ను ఆశ్రయిస్తున్నారు. వేధింపులు, బెదిరింపులు, కుటుంబ గొడవలు, రోడ్డు ప్రమాదాలు తదితర సమస్యల గురించి ఎక్కువగా ఫిర్యాదులు రావడమే ఇందుకు నిదర్శనం. ఫోను రాగానే కమాండ్ అండ్ కంట్రోలు ద్వారా బ్లూకోల్ట్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి నిమిషాల్లో వెళ్లి ఫిర్యాదు తీవ్రతను బట్టి చర్యలు తీసుకుంటున్నారు. గతంలో డయల్ 100కు సంబంధించి అప్పటి రాజధాని హైదరాబాదులో కార్యాలయం ఉండేది. అయితే ఎవరైనా డయల్ 100కు కాల్స్ చేస్తే హైదరాబాద్‌కు వెళ్లి అక్కడి నుంచి సంబంధిత పోలీసుస్టేషన్‌లకు సమాచారం అందించేవారు. రెండేళ్ల నుంచి జిల్లాలో డయల్ 100 కేంద్రం ఏర్పాటు చేసి.. కమాండ్ అండ్ కంట్రోల్‌ను దీనికి అనుసంధానం చేశారు. ఎవరైనా ఫోను చేస్తే నిమిషాల్లోనే బ్లూకోల్ట్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరకొని ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. డయల్ 100కు రోజుకు వెయ్యికి పైగానే కాల్స్ వస్తున్నాయంటే ప్రజలకు ఏ స్థాయిలో నమ్మకం ఉందో అర్థమవుతుంది.. రోజుకు వెయ్యికి పైగానే వస్తుండగా వీటిలో ఎక్కువగా కుటుంబ సమస్యలు, బెదిరింపులు, వేధింపులు, రోడ్డు ప్రమాదాలపైనే కాల్స్ వస్తున్నాయి. గతంలో ఏదైనా ఘటన జరిగితే పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలంటే నేటికి భయపడేవారున్నారు. తమ కళ్ల ముందే ఏదైనా గొడవలు, దొంగతనం, దోపిడీ, హత్య, హత్యాయత్నం, ఆత్మహత్య, అసాంఘిక కార్యకలాపాలు, ట్రాఫిక్ స్తంభించినా ఇలాంటి వాటిపై సమాచారం ఇస్తే పోలీసులకు సాక్ష్యం చెప్పాల్సి వస్తుందేమోనని చాలా మందిలో అనుమానం ఉంటుంది. ఇలాంటి సందేహాలను రూపుమాపుతూ పోలీసుశాఖ డయల్ 100ను రూపొందించింది. సమాచారం ఇచ్చిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీసులు స్పందించాలి. సంఘటన వివరాలను వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది.

# రాయలసీమ ద్రోహి ఎమ్మెల్యే బాలకృష్ణ

### వైకాపా కార్యకర్తల నిరసన ప్రదర్శనలు

### హిందూపురంలో హీరోకు చేదు అనుభవం

హిందూపురం,జనవరి30(ఆర్ఎన్ఎ): అమరావతి ప్రాంతంలో మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఉధృతంగా ఉద్యమం సాగుతోంది. ఈ ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. దీంతో ఆ పార్టీ తరపున అనంతపురం జిల్లా హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్న సినీ నటుడు బాలకృష్ణకు సొంత నియోజకవర్గంలో చేదు అనుభవం ఎదురైంది. రాయలసీమ ద్రోహి అంటూ వైకాపా కార్యకర్తలు, నేతలు నినాదాలు చేస్తూ బాలయ్య కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. తన సొంత నియోజకవర్గంలో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన కాన్వాయ్‌ను అడ్డుకున్న స్థానికులు... అధికార వికేంద్రీకరణకు అడ్డుపడుతున్నారంటూ నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాయలసీమలో హైకోర్టును బాలకృష్ణ అడ్డుకుంటున్నారంటూ వైసీపీ నేతలు, కార్యకర్తలు విమర్శలు గుప్పించారు. ఆయనను రాయలసీమ ద్రోహి అంట, వెనక్కి వెళ్లిపోవాలంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. టీడీపీ కార్యకర్తలు బాలకృష్ణకు మద్దతుగా నిలిచారు. వైసీపీ కార్యకర్తలను పోలీసులు అదుపు చేసే ప్రయత్నం చేసారు. కాగా, గత కొన్ని రోజులుగా రాజధాని కోసం తమ భూములు ఉచితంగా ఇచ్చిన రైతులు గత 45 రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెల్సిందే. ఈ ఆందోళన చేస్తున్న రైతులకు వైకాపా మినహా మిగిలిన రాజకీయ పార్టీలకు చెందిన నేతలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# రహదారుల భద్రతపై అవగాహన ర్యాలీ..!




సంగారెడ్డి జనవరి 30 (నేటినిజం ప్రతినిధి) 31 వ జాతీయ రహదారుల భద్రత వారోత్సవాలలో భాగంగా బుధవారం నాడు రవాణ శాఖ ఆధ్వర్యంలో ఆటో రీక్ష ర్యాలీ స్థానిక అంబెడ్కర్ స్టేడియం నుండి పోతిరెడ్డి పల్లి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇ ఎం వి ఐ లు లావణ్య, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం మిర్చి యార్డులో ఆందోళన

### ధరలు తగ్గించడంపై రైతులు ఆగ్రహం

ఖమ్మం,జనవరి30(ఆర్ఎన్ఎ): వరంగల్, ఖమ్మం మిర్చి యార్డుల్లో రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి.

మిర్చికి గిట్టుబాటు ధరలు కల్పించాలని వరంగల్ ఎనుమాముల మార్కెట్లో బుదవారం రైతులు ఆందోళనకు దిగారు. తాజాగా ఖమ్మం మిర్చి యార్డులో ఉద్రిక్తత నెలకొంది. మిరప ధర పతనాన్ని నిరసిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. ఒకేసారి మిర్చిధరను రూ. 5 వేలు తగ్గించి క్వింటాల్‌కు రూ. 13,000 కేటాయించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా జెండా పాట రూ. 17000లుగా పెట్టి.. ఇవాళ ఒకేసారి తగ్గించటంతో ఆందోళనకు దిగారు. పంటను అమ్మేది లేదంటూ మార్కెట్ గేట్లు మూసి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సర్ది చెప్పేందుకు వచ్చిన మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరమణను రైతులు చుట్టుముట్టారు. ధర పెంచేంతవరకు పంపించేది లేదంటూ అడ్డుకున్నారు. అక్కడికి చేరుకొన్న పోలీసులు రైతులను చెదరగొట్టి ఆయన్ని కార్యాలయానికి పంపించారు. అనంతరం ఛైర్మన్ వ్యాపారులతో సంప్రదింపులు జరిపి జెండా పాట రూ. 15000లకు నిర్ణయించారు. అయితే కొనుగోళ్లు మాత్రం రూ. 10,000, రూ. 12,000లకు అడగటంతో రైతులు తమ పంటను అమ్మబోమని అక్కడే ఆందోళన చేస్తున్నారు.

# కౌన్సిలింగ్‌తో వికలాంగుడి సమస్య పరిష్కరించిన రామడుగు పోలీసులు



కరీంనగర్, జనవరి 30 (నేటినిజం ప్రతినిధి)తన చెల్లికి పెళ్ళి చేసేందుకు ప్రయత్నిస్తున్న ఒకవికలాంగుడు తనకు అడ్డంకిగా ఉన్న సమస్యను పరిష్కరించాలంటూ గురువారం నాడు రామడుగు పోలీసులను ఆశ్రయించాడు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సదరు వికలాంగుడిని వీల్‌ఛైర్ ద్వారా పోలీస్‌స్టేషన్‌లోకి తీసుకవచ్చి ఫిర్యాధును స్వీకరించి సమస్యను పరిష్కరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

మండలంలోని రామచంద్రాపూర్‌కు చెందిన వికలాంగుడు కొడిమ్యాల మల్లేశం(42) తన చెల్లిపెళ్ళి చేయడం కోసం వివిధ రకాలుగా ప్రయత్నం చేస్తుండగా వరుసకు సోదరులైన వ్యక్తులు చెల్లిపెళ్ళి కాకుండా అడ్డుకుంటున్నారంటూ ఫిర్యాధు చేశాడు. సత్వరం స్పందించిన రామడుగు ఎస్ఐ అనూష సదరు వ్యక్తులను పిలిపించి చొప్పదండి సిఐ ఓ రమేష్ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యను పరిష్కరించారు. ఫిర్యాధు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సదరు వికలాంగుడిని రిసెప్షన్‌కౌంటర్‌లో విధులను నిర్వహిస్తున్న కానిస్టేబుల్ టి వేదశ్రీ వెంటనే వీల్‌ఛైర్‌ను తీసుకునివెళ్ళి రాంప్‌పై నుండి సదరు వికలాంగుడిని రిసెప్షన్‌కౌంటర్ వద్దకు తీసుకవచ్చారు. సదరు వికలాంగుడికి మంచినీళ్ళు, టీ అందించిన తర్వాత సదరు వ్యక్తి చెప్పిన విషయాలను ఓపికగా ఆలకించి ఫిర్యాదును స్వీకరించారు.

**ఫిర్యాదుదారులకు ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఉచితంగా టీ**

పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులకు మొదట టీని ఉచితంగా అందించేందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ప్రతి పోలీస్‌స్టేషన్‌కు టీ మిషన్‌లను అందజేశారు.

**ర్యాంప్‌ల నిర్మాణం, వీల్‌ఛైర్ల ఏర్పాటుతో పెరుగుతున్న ఫిర్యాదుల శాతం**

వృద్దులు, వికలాంగులు పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చినట్లయితే వారు ఠాణామెట్లెక్కకుండా ఉండేందుకు ప్రతి పోలీస్‌స్టేషన్‌తో పాటు కమీషనరేట్ కేంద్రంలో ర్యాంప్‌లను నిర్మించి, వీల్‌ఛైర్‌లను ఏర్పాటు చేశారు. వృద్దులు, వికలాంగులకోసం ర్యాంప్‌లను నిర్మించి వీల్‌ఛైర్‌లను ఏర్పాటు చేయడంతో గతంలో శరీరం సహకరించక పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కేందుకు వెనుకంజవేసిన వారు నేడు పోలీస్ కమీషనర్ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

# కేరళ తరహా పటిష్ట పంచాయితీ వ్యవస్థ

### దీనిపై పరిశీలన చేయాలంటున్న లెఫ్ట్ నేతలు

అమరావతి,జనవరి30(ఆర్ఎన్ఎ): పంచాయతీల్లో పన్నుల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నట్లు ఇటీవల నిర్వహించిన ఒక పరిశీలనలో వెల్లడైంది. కొత్త భవనాలకు ఆస్తి పన్ను విధింపు, ఉన్న పన్నులను ప్రతి అయిదేళ్లకోసారి సవరించాలన్న ఆదేశాలు పంచాయతీల్లో అమలుకు నోచుకోవడం లేదు. ఆర్థిక సంఘ నిధులు, దస్తావేజుల రిజిస్ట్రేషన్లపై వచ్చే స్టాంపు డ్యూటీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే గ్రాంట్లతోనే అత్యధిక పంచాయతీలు సరిపెట్టుకుంటున్నాయి. కేరళ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో పంచాయతీలు ఆర్థికంగా బలోపేతంగా ఉన్నాయంటే పన్నుల వ్యవస్థ పటిష్ఠంగా ఉండటమే ప్రధాన కారణమని లెఫ్ట్ నేతలు అంటున్నారు. రాష్ట్రంలోని 12,918 పంచాయతీలకు ఆస్తి పన్ను, పన్నేతర రుసుముల కింద ఏటా రూ. 732కోట్లకుపైగా ఆదాయం వస్తున్నట్లు గణాంకాలున్నాయి. కానీ, 50శాతంనుంచి 60శాతానికి మించి అందులో వసూలు కావడం లేదు. పాలకవర్గాలు పట్టించుకోకపోవడం, ప్రజల సహకారం కొరవడటమే ఇందుకు కారణం అని భావిస్తున్నారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సాయం అవసరం కాగా, ఇప్పటికే అనేక కార్యక్రమాలు రూపొందించినప్పటికీ వాటికి నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. తద్వారా పనులపై ప్రతికూల ప్రభావం పడుతోంది. పట్టణ తరహా గ్రామీణాభివృద్ధి (రూర్బన్) కార్యక్రమం కోసం 2015-16లో రాష్ట్రంలోని విశాఖపట్నం, నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోని అయిదు పంచాయతీలను ఎంపిక చేశారు. రూ. 135 కోట్లతో ఆయా గ్రామాల్లో వివిధ పనుల నిర్వహణకు వీలుగా కార్యాచరణ రూపొందించారు. ఇందులో కేంద్రం 60శాతం, రాష్ట్రం మిగతా 40 శాతం నిధులు సమకూర్చేందుకు ఒప్పందం కుదిరింది.

ఈ పనులు రెండేళ్లయినా పూర్తి చేయని పరిస్థితి నెలకొంది. రెండో విడత మరో ఆరు జిల్లాల్లో రూ. 180 కోట్లతో పనుల నిర్వహణకు అనుమతులిచ్చారు. నిధులు గడువులోగా ఖర్చు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి. కేంద్రం కూడా నిధులు సకాలంలో విడుదల చేయాలి. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 32 లక్షల కుటుంబాల కోసం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారు. మార్చిలోగా మరో 16 లక్షల నిర్మాణాలను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇళ్ల నుంచి చెత్తతోపాటు పశువుల పేడనూ సేకరించి వాటి ద్వారా ఏటా రూ. 600 కోట్ల సంపద సృష్టించేందుకు ప్రణాళికలు రూపొందించారు. పన్నేతర రుసుము వసూళ్లు, అందులోని లొసుగులను సవరిస్తే ఆదాయం పెరిగే అవకాశం ఉన్నా ఆ దిశగా గ్రామ పంచాయతీలు దృష్టి సారించడం లేదు. రెండు జిల్లాలను ఇప్పటికే బహిరంగ మలవిసర్జన రహిత ప్రాంతాలుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం మిగతా 11 జిల్లాలపైనా దృష్టి పెట్టింది. భారీగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నా వాటి నిర్వహణ చాలా జిల్లాల్లో అధ్వానంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. మిషన్ అంత్యోదయ కార్యక్రమంలో భాగంగా 2,584 గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేలా ఇతర ప్రభుత్వశాఖలను అనుసంధానించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటికి కేంద్రం సకాలంలో నిధులు విడుదల చేస్తే మరిన్ని ఫలితాలు సాధించొచ్చని భావిస్తున్నారు. దేశంలోనే మొదటిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫైబర్ గ్రిడ్ సంస్థను ఏర్పాటుచేశారు. దాని ద్వారా నెలకు రూ. 150లకే ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సదుపాయాన్ని మారుమూల పల్లెలకు అందించడం సమాచార రంగంలో ఓ విప్లవంగా చూడాలి. సాంకేతిక పరిజ్ఞానంతో వైర్లు వేయడానికి అవకాశం లేని గ్రామాలకు వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం కల్పిస్తున్నారు. 20 కిలోమీటర్ల పరిధిలో దీని ద్వారా 20 జీబీపీఎస్

వేగంతో ఈ సౌకర్యం కల్పించవచ్చు. ఈ సేవలను రాష్ట్రంలోని పంచాయతీలన్నింటికీ అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీంతో సమాచార విప్లవం పంచాయితీలకు చేరగలదని ఐటి మంత్రి లోకేశ్ భావిస్తున్నారు.




కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో జరిగిన గాంధీ వర్ధంతి సభలో నివాళి అర్పించిన కార్యకర్తలు

# జాతిపితకు ఘనంగా నివాళి



### రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి, ప్రధాని శ్రద్ధాంజలి
### బాపూఘాట్ వద్ద నివాళి అర్పించిన గవర్నర్, సిఎంలు

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు ఘనంగా నివాళి అర్పించింది. జాతిపిత వర్ధంతి వేడుకలు దేశవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఆయన సమాధి రాజ్‌ఘాట్ వద్ద ప్రముఖులు నివాళులర్పించారు. రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు,ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్,బీజేపీ సీనియర్ నేత లాల్‌కృష్ణ అద్వానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ, డిఫెన్స్ స్టాఫ్ చీఫ్(సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్, ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవాణెళి, నావీ చీఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్, ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఆర్‌కేఎస్ బదూరియా తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతిపిత సేవలు, ఆశయాలను దేశ ప్రజలందరూ స్మరించుకున్నారు.

గాంధీ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. భారత జాతిపిత, ఆంగ్లేయుల నుంచి దేశానికి స్వాతంత్య్రం సాధించిపెట్టిన మహా నాయకుడు గాంధీజీ. ఆ మహా నాయకుడి 72వ వర్ధంతి నేడు. ఈ సందర్భంగా యావత్‌భారతావని ఆయనకు నివాళులు అర్పిస్తోంది. సత్యం, అహింసా అనే రెండు సిద్ధాంతాలతోనే ఆయన దేశానికి స్వాతంత్య్రం సాధించిపెట్టారని భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. ఆయనకు నేను మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని అన్నారు. అహింసా మార్గంలో కూడా యుద్ధం చేయొచ్చని ఆయన ప్రపంచానికి చాటిచెప్పారు. ఆ నాయకుడి జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోవని ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఆయన మరణించి దశాబ్దాలు గడుస్తున్నా.. భారత ప్రజలు ఆయనను నిత్యం స్మరించుకుంటారని ఆయన తెలిపారు.

బాపూఘాట్ వద్ద నివాళి

తెలంగాణలోనూ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపుఘాట్ వద్ద గాంధీ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాలులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ 72వ వర్ధంతి సందర్భంగా గాంధీజీని సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. సత్యం, అహింస సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశం అందించిన గాంధీజీ మార్గం సదా ఆచరణీయం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఎంతటి కష్టతరమైన లక్ష్యాన్నైనా సత్యాగ్రహ దీక్షతో సాధించొచ్చు అని గాంధీజీ నిరూపించారు. గాంధీజీ సందేశం అనేక సమస్యలకు పరిష్కారం చూపిందని సీఎం కేసీఆర్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా బాపుఘాట్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపుఘాట్‌లో సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహమూద్ అలీ, మేయర్ బొంతు రాంమోహన్, హిమాచల్ గవర్నర్ బండారు దత్తాత్రేయ పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు చేశారు. జాతిపిత వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎవరికి వారు మౌనం పాటించారు. జాతిపిత మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్య్రం తెచ్చి పెట్టడమే కాకుండా.. ప్రపంచానికే శాంతిదూతగా నిలిచారని తెలంగాణ శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు.

# జనసంద్రంగా మారిన మేడారం

### ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జాతర
### భారీ ఏర్పాట్లతో జాతరకు తరలి వస్తోన్న జనం

ములుగు,జనవరి30(ఆర్ఎన్ఎ): భక్త జన సందోహంతో మేడారం జాతర సందడిగా మారింది. మేడారం సంబరం తెలంగాణ కుంభమేళాగా, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రఖ్యాతి చెందింది. అనేక రాష్ట్రాల నుంచి ఆదివాసీలు అమ్మల దర్శనానికి తరలివస్తారు. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర జరగనుంది. వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామని నార్త్ జోన్ ఐజీ నాగిరెడ్డి వెల్లడించారు. జాతరలో 10 వేల మంది పోలీసులను బందోబస్తు విధులకు వినియోగిస్తున్నామన్నారు. గద్దెలపైకి అమ్మవార్లను చేర్చిన తరవాత అప్పటి నుంచి జాతర అధికారికంగా ప్రారంభమవుతుంది. చిలుకలగుట్ట నుంచి సమ్మక్క గద్దెలపైకి చేరితే సకల వన దేవతలు కొలువైనట్టే. ఈ నేపథ్యంలో ఇప్పటినుంచే ఇసుకేస్తే రాలనంతగా మేడారం వనమంతా జనంతో నిండిపోతునున్నది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి వచ్చిన వివిధ తెగలకు చెందిన గిరిజనులు గుస్సాడీ, థింసా, కొమ్ము కోయ, నాయక్‌పోడ్ తదితర నృత్యాలతో మేడారంలో సందడి చేస్తున్నారు. సాధారణ సమయంలో కనుచూపు మేర ఖాళీగా కనిపించే మేడారం చీమలదండులా మారుతున్నది. తాత్కాలిక గుడారాలు, లెక్కకు మిక్కిలి వాహనాలతో మేడారం మహానగరాన్ని తలపిస్తున్నది. పిల్లాపాపలతో వనదేవతలను దర్శించుకొనేందుకు పయనమవుతున్నారు. సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను ఇప్పటికే మంత్రులు, అధికారులు పరిశీలించారు. భక్తులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఇకపోతే మేడారం మహాజాతరకు సర్వం సిద్ధమైంది. తల్లుల ఆగమనానికి సమయం ఆసన్నమైంది. ఎన్నాళ్లు గానో ఎదురు చూస్తున్న అద్భుత ఘట్టం ఆవిష్కారమయ్యే ఘడియ దగ్గరపడింది. వనం కాస్తా జనసంద్రం కానుంది. ఎవరిని కదిలించినా మేడారం జాతరకు వెళుతున్నామని చెబుతున్న వారే. సమ్మక్క- సారలమ్మ సంబురం బుధవారం నుంచి మొదలు కాబోతోంది. భక్తులు పెద్ద సంఖ్యలో వన జాతరకు వచ్చేందుకు ఎదురుచూస్తున్నారు. గద్దెల వద్ద అవస్థలు ఎదురుకాకుండా ఉండేందుకు ప్రణాళికాయుతంగా క్యూలైన్లను నిర్మించారు. కాలినడక, ఎడ్లబండి, బస్సు, సొంత వాహనాలు ఎలా కుదిరితే అలా గద్దెలను దర్శించుకోవడానికి రానున్నారు. నిజానికి నెలరోజుల ముందు నుంచే జనం తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ సారి ఏకంగా కోటి మందికి పైగా భక్త కోటి రానున్నట్టు అధికారులు అంచనా వేశారు. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, భక్తులకు రక్షణ కల్పించేందుకు సిద్ధమయ్యారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘాతోపాటు, పదివేల మంది పోలీసులు పనిచేయనున్నారు. గత జాతర్లలో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఉండేందుకు పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు. పలువురు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. రాకపోకలకు ఇబ్బంది కల్గకుండా ఉండేందుకు వన్‌వేను పెట్టారు. వేలాది మరుగుదొడ్లను కట్టారు. నిరంతరం తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేశారు. స్నానాలకు ఇబ్బందులు లేకుండా జంపన్నవాగులో నీరు పారేలా లక్నవరం నుంచి నీటిని విడుదల చేశారు. వీవీఐపీల నుంచి మొదలుపెడితే సామాన్యులు బస చేయగల వివిధ రకాల గుడారాలు ఉన్నాయి. ఒకప్పుడు గోడ ప్రతులకు పరిమితమైన ప్రచారం కాస్తా ఇప్పుడు సామాజిక మాధ్యమాలతో చక్కర్లు కొడుతోంది. ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్‌ను, వెబ్‌సైటును రూపొందించడంతో జాతర వివరాలు తెలుసుకునే వీలు కలిఇంది. దీనికితోడు అధికారులు ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్లలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా మేడారం చేరుకునే రహదారి పొడవునా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. భక్తులు ప్రైవేటు వాహనాల ద్వారా వచ్చి వెళ్లేందుకు వన్‌వే విధానాన్ని అమలు చేస్తున్నారు. వారం రోజులుగా మేడారంలోనే మకాం వేసిన ఉన్నతాధికారులు భక్తుల కల్పించే ఏర్పాట్లు, భద్రతపై నిరంతరం సమీక్షిసున్నారు. జంపన్నవాగు, అమ్మవార్ల గద్దెల ప్రాంగణం, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పోలీసులు విధుల్లో చేరారు. భక్తులు పుణ్య స్నానాలు చేయటానికి లక్నవరం సరస్సు నుంచి విడుదలచేసిన నీరు జంపన్నవాగులోకి చేరింది. ఇక్కడ మహిళలు దుస్తులు మార్చుకోవడానికితాత్కాలిక గదులను సిద్ధం చేశారు. కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఏటూరు నాగారం ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు మేడారంలోనే మకాంవేసి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

# డీహెచ్‌ఎఫ్‌లో అక్రమాలు

నకిలీ ఖాతాలకు రూ. 12,733కోట్ల రుణాలు ఇచ్చినట్టు గుర్తించిన ఈడీ

ముంబయి,జనవరి30(ఆర్ఎన్ఎ): ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ డీహెచ్‌ఎఫ్‌ఎల్ కేసులో తీవ్రమైన లోటుపాట్లను ఈడీ గుర్తించింది. ఈ విషయాన్ని ప్రత్యేక న్యాయస్థానం ఎదుట ప్రస్తావించింది. దేవాన్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ లక్ష నకిలీ ఖాతాలకు రూ. 12,733 కోట్లను రుణాలుగా ఇచ్చినట్లు చూపిందని వెల్లడించింది. వీటిల్లో 80 డమ్మీ కంపెనీలని పేర్కొంది. డీహెచ్‌ఎఫ్‌ఎల్ ఛైర్మన్, ఎండీ కపిల్ వాద్వాన్ రిమాండ్‌పై విచారణ సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించింది. ఆయన కస్టడీని జనవరి 30వరకు న్యాయస్థానం పొడిగించింది. ఆయన్ను జనవరి 27వ తేదీన అరెస్టు చేసింన సంగతి తెలిసిందే. నిధులను 80 డమ్మీ కంపెనీలకు మళ్లించారు. మరికొందరు బిల్డర్లు కూడా నిధులను చట్టవిరుద్ధంగా మళ్లించడంపై దర్యాప్తు చేస్తున్నాం. ఆ నిధులు మొత్తం ఈ డమ్మీ కంపెనీలకు మళ్లించారు. వీటికి ఎటువంటి కాగితాలు.. ఎటువంటి మంజూరీలు లేవు. దాదాపు లక్ష మంది

# నిర్భయ దోషులకు ఉరి అమలుపై సందేహాలు

### దోషుల్లో ఒకరు స్టే కోరుతో ట్రయల్ కోర్టులో పిటిషన్
### మరోదోషి వినయ్ శర్మ రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్

న్యూఢిల్లీ,జనవరి30(ఆర్ఎన్ఎ): నిర్భయ కేసులో నలుగురు దోషుల ఉరిశిక్ష అమలు మరో రెండు రోజులే మిగిలివున్న తరుణంలో.. వారిలో ఒకడు గురువారం మళ్లీ ఢిల్లీ ట్రయల్ కోర్టును ఆశ్రయించాడు. ఫిబ్రవరి 1న ఉరిశిక్షను నిలిపివేయాలంటూ నలుగురు దోషుల్లో ఒకడైన అక్షయ్ సింగ్ పిటిషన్ దాఖలు చేశాడు. న్యాయపరమైన అన్ని అవకాశాలు వినియోగించుకునేంత వరకు.. ఉరిశిక్ష అమలు చేయొద్దని ధర్మాసనాన్ని కోరాడు. ఈ మేరకు నిందితుల తరపు లాయర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ ట్రయల్ కోర్టు విచారణ చేపట్టనుంది. మరోవైపు తనకు విధించిన ఉరిశిక్షను సవాల్ చేస్తూ అక్షయ్ దాఖలు చేసిన క్యూరేటివ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. కాగా బుధవారం మరో దోషి వినయ్ శర్మ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు క్షమాభిక్ష పిటిషన్ పెట్టుకున్నాడు. కోర్టు విచారణ సందర్భంగా ఇప్పటికే జైలు తాను పలుమార్లు చనిపోయానంటూ అతడు క్షమాభిక్ష పిటిషన్‌లో పేర్కొన్నాడు. తాజా పిటిషన్ల కారణంగా శనివారం ఉదయం 6 గంటలకు అమలు చేయాల్సిన ఉరిశిక్షపై సందేహాలు నెలకొన్నాయి. నలుగురు దోషుల డెత్ వారెంట్లపై స్టే ఇవ్వాలని న్యాయవాది ఏపీ సింగ్ పిటిషన్ దాఖలు చేశారు. ఫిబ్రవరి 1న ఉరిశిక్ష అమలు చేయాలన్న వారెంట్లపై స్టే కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. నలుగురు దోషుల న్యాయ అవకాశాలు పూర్తయ్యే వరకు డెత్ వారెంట్లు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. దీంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'నిర్భయ' లైంగికదాడి, హత్య కేసులో నలుగురు దోషులకు ఉరిశిక్ష అమలుపై మరోసారి అనిశ్చితి నెలకొన్నది. ఫిబ్రవరి 1న వారిని ఉరితీయడం అనుమానంగానే ఉన్నది. ఈ కేసులో రెండో దోషి అయిన వినయ్‌కుమార్ శర్మ బుధవారం రాష్ట్రపతి ముందు క్షమాభిక్ష పిటిషన్‌ను దాఖలుచేయగా, మూడో దోషి అయిన అక్షయ్‌కుమార్ సింగ్ సుప్రీంకోర్టులో క్యూరేటివ్ పిటిషన్‌ను దాఖలుచేశాడు. ఢిల్లీ జైలు నిబంధనల ప్రకారం.. ఒక కేసులో పలువురు దోషులున్నప్పుడు చివరి దోషి కూడా తనకున్న న్యాయపరమైన హక్కులను వినియోగించుకునేంత వరకు వారిలో ఏ ఒక్కరికీ ఉరిశిక్ష అమలు చేయడానికి వీల్లేదు. అలాగే సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. రాష్ట్రపతి క్షమాభిక్షను తిరస్కరించిన తరువాత 14 రోజుల వరకు దోషులను ఉరితీయకూడదు. నిర్భయ కేసులో నలుగురు దోషులు ముకేశ్ కుమార్ సింగ్ (32), పవన్ గుప్తా (25), వినయ్ కుమార్ శర్మ (26), అక్షయ్ కుమార్ సింగ్‌లను ఫిబ్రవరి 1న ఉదయం 6 గంటలకు ఉరితీయాలని ట్రయల్ కోర్టు ఈ నెల 17న రెండోసారి డెత్ వారెంట్ జారీచేసింది. అంతకుముందు ఈ నెల 22న ఉరితీయాలంటూ ఈ నెల 7న వారంట్ జారీచేసిన్నపటికీ అది వాయిదాపడింది.

# మేల్ ఎస్కార్ట్ పేరుతో ఘరానా మోసం

### -యువకుల నుంచి డబ్బులు వసూళ్లు

హైదరాబాద్,జనవరి30(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ కేంద్రంగా మేల్ ఎస్కార్ట్ అంటూ దుర్గాప్రసాద్ అనే ప్రబుద్ధుడు పెద్ద ఘరానా మోసానికి పాల్పడ్డాడు.. నెలకు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు సంపాదించవచ్చంటూ.. వెబ్‌సైట్ ఆధారంగా ప్రకటనలు చేస్తూ.. యువకులను బురిడీకొట్టించాడు. లోకాంటో అడ్డగా ఈ మేల్ ఎస్కార్ట్ దందాకు తెరలేపాడు.

అందులో అందమైన అమ్మాయిల ఫోటోస్ పెడుతూ.. వారందరికీ మేల్ ఎస్కార్ట్ అవసరమంటూ ప్రకటనలు చేసేవాడు. విధిలో భాగంగా డబ్బున్న అమ్మాయిలను, మహిళలను కలిసి.. వారిని సుఖపెడితే చాలని.. రోజుకు రూ. 15 వేల వరకు సంపాదించుకోవచ్చని అందులో ప్రకటించేవాడు. ఈ మోసపూరిత ప్రకటనలు చూసిన యువకులు.. నిందితుడికి కాల్ చేసేవారు. అయితే ఈ క్రమంలో దుర్గాప్రసాద్ సదరు అమ్మాయిలు, మహిళల వద్దకు వెళ్లాలంటే.. కొన్ని షరతులు ఉన్నాయంటూ తెలిపేవాడు. తొలుత రూ. 1000/- చెల్లిస్తేనే వారి వద్దకు పంపిస్తానంటూ తెలిపేవాడు. దీంతో ఆశపడ్డ యువకులంతా.. దుర్గాప్రసాద్ చెప్పినట్లు వింటూ.. అతని బ్యాంక్ అకౌంట్‌కు డబ్బులు పంపడం మొదలుపెట్టారు. అయితే డబ్బులు అందిన తర్వాత వారి ఫోన్ నంబర్లను బ్లాక్ లిస్టులో పెడుతుండేవాడు. అయితే మోసపోయామని వారు గ్రహించినా.. చిన్నమొత్తంలో డబ్బే కదా అని.. లైట్ తీసుకుని.. పోలీసులకు కూడా సమాచారాన్ని తెలియజేయలేదు. అయితే ఇదే అదనుగా దుర్గాప్రసాద్ మరింత రెచ్చిపోయి ప్రకటనలు చేస్తూ మోసాలకు పాల్పడ్డాడు. అయితే కొందరు ఈ విషయంపై కేసు పెట్టడంతో.. పోలీసులు సీరియస్‌గా తీసుకోవడంతో.. అసలు విషయం బయటపడింది. దుర్గాప్రసాద్ బాధితుల్లో దాదాపు 1200 మంది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.